ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 29, మే 2023 16 పేజీలు






## పొంగులేటి, మంత్రి పువ్వాడ అనుచరుల డిష్యూం.. డిష్యూం

వివాదానికి కారణమైన సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టింగ్‌లు

6లో...


# స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించాలి

వార్త కథనాలకు స్పందించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్

ప్రమాదాల నివారణపై ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచనలు చేసిన ఏఎస్పీ

16లో...
















16లో...



## ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్ధపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు అమరవాది మురళీకృష్ణమాచార్యులు,అమరవాది కృష్ణమాచార్యులు శ్రీకాంత్ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-పోడు భూముల పేరుతో రాజకీయాలు**

**-సీఎం కేసీఆర్ కృషితో జూన్ 24 నుండి పోడు పట్టాలు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**
అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయం అని, కొంత మంది పోడు భూముల పేరుతో జిల్లాలో రాజకీయాలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్ కృషితో జూన్ 24 నుండి గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని సర్వేలు కూడా పూర్తయిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుందన్నారు. జూన్ 24 నుండి 30 వరకు రాష్ట్రంలో గిరిజనులకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. కొందరు పోడు భూముల పేరుతో కొత్త రాజకీయాలు చేస్తున్నారని, కొత్తగూడెంలో చేసింది పోడుయాత్ర కాదని పాడుయాత్ర అని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి పొంగులేటికి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. జిల్లాలో పోడుదారులకు పట్టా పాసుపుస్తకాలు జిల్లా కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, బొలిశెట్టి నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మావోయిస్టు మిలీషియా సభ్యుడు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
నిషేధిత సీపీఐ మావోయిస్టు మిలీషియా సభ్యుడిని దుమ్ముగూడెం పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం ఎస్సై నర్సిరెడ్డి పోలీసు సిబ్బంది, 141 -ఏ బెటాలియన్ సిఆర్‌పీఎఫ్ సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతున్నాడని అతనిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎంటపాడు గ్రామానికి చెందిన సోడి ముయ్యఉరఫ్ అనిల్‌గా తెలిపాడని, కిష్టారం ఏరియా కమిటీ మావోయిస్టు మిలీషియా సభ్యుడిగా పనిచేస్తున్నట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు. అతని వద్ద 6 కరపత్రాలు స్వాధీనం చేసుకుని అతడిని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించినట్లుగా దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.



## టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ శతజయంతి వేడుకలు

**సారపాక, ప్రభాతవార్త :**
ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా టీఎన్‌టీయూసీ ఐటీసీ భద్రాచలం ఆధ్వర్యంలో సారపాక సెంటర్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ భద్రాచలం టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, చైర్మన్ గల్లా నాగభూషయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్రప్రసాద్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు చావా మహేశ్వరరావు, టీఎన్‌టీయూసీ కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**-ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సర్పంచ్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
ఎన్‌టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు సిరిపురపు స్వప్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌దేనని కొనియాడారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం నుండి పేదలకు ఇల్లు నిర్మాణం దగ్గర నుండి ప్రతీది అన్ని వర్గాలకు అందే విధంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌టీఆర్ శతజయంతి సందర్భంగా రక్తదానం



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో గల ఎన్‌టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. తెలుగుదేశం పార్టీ స్థాపించి అనేక అసాధ్యం కానీ సంస్కరణలు చేశారని పేద ప్రజలకు ప్రభుత్వాన్ని దగ్గర చేశారని, మహిళలకు ఆస్తిలో సగభాగం, రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా ఇళ్ళ నిర్మాణం, అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని కొనియాడారు. తెలుగు మాట్లాడేవారు ఉన్నంతవరకు ఎన్‌టీఆర్ జయంతులు, వర్ధంతిలు జరుగుతాయని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అజీం, మరో 10 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ వేడుకలలో కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కోనేరు రాము, తాలూరి చిట్టిబాబు, కుంచాల రాజారాం, నూతలపాటి దాసయ్య, రాఘవ, రేపాక రాంబాబు, అనిల్, ఆదినారాయణ, భక్తుల శ్రీను, తాళ్ళూరు అనసూయ, గౌతమి, సీత, చుక్కమ్మ, మణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు మండిపోతున్న కూరగాయల ధరలు

## - అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు- వేసవి సీజన్ ప్రణాళిక అమలులో అధికారులు నిర్లక్ష్యం

## - ధరల నియంత్రణలో ముందుచూపు కరువు- తీవ్ర ఎండలతో భారీగా పడిపోయిన



కరకగూడెం,ప్రభాతవార్త:

ఈ ఏడాది విపరీతమైన ఎండలు,దానికి తోడు అకాలవర్షాలు పడటంతో కూరగాయలు సాగు భారీగ పడిపోవడంతోధరలు విపరీతంగా మండిపోతున్నాయి.అయినా ఉద్యానవన శాఖ ఉలుకూ పలుకు లేకుండా పోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.డిమాండ్‌కు అనుగునంగా కూరగాయల సాగుకాక పోవడంతో ధరలు అమాంతంగా పెరిగి ఆకాశాన్నంటాయి. ఇలా కాలం ఏదైనా ధరులు అదే స్థాయిలో కనిపిస్తున్నాయి.ముఖ్యంగా వేసవిలో ధరల తీవ్రత మరింతగా కనిపిస్తుంది.సగటు మనిషిని అతలా కుతలం చేస్తున్నా కూరగాయల ధరలను చూస్తే జనర బెంబేలెత్తిపోతున్నారు.అసలే నీటి వనరులు లేక జిల్లాలో అంతంత మాత్రంగానే కూరగాయల పంటలు సాగవుతున్నాయి. ప్రధానంగా పినపాక నియోజకవర్గంలోని సాంబాయిగూడెం,రామజావరం,కరకగూడెం,అశాె్వపురం.తధితర ప్రాంతాల్లో ఎక్కువ మంది రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు .యాసాంగి పంటలసాగు పనులు పూర్తి కావడంతో కూరగాయల సాగు ఒక్కసారిగా పడిపోవడంతో దిగుబడులు రాక ఇతర ప్రాంతాలపై ఆధార పడాల్సి వస్తుంది.ఈ యేడు భారీగా అకాల వర్షాలు,ఈదురుగాలులు,వడగండ్ల వానలు కురవడంతో ఉన్న కాస్తపంటలు నేల మట్టం అయ్యాయి.దీంతో ధరలు మరింత పైపైకి వస్తున్నాయి.పెరిగిన ధరలతో కూరగాయలు జోలికి వెల్లకుండా పప్పు దినుసులతో సరిపెట్టుకుంటూ కాలం వెల్ల దీస్తున్నారు.ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను కూరగాయల సాగువైపు సమయాత్తం చేయాల్సిన ఉద్యానవన శాఖ అధికారులు పత్తాలేకుండా పోతున్నారు.వచ్చేవానాకాలం పంటల సాగుకు ప్రణాళికలు కూడా రూపోందించి నట్లు కనిపించడం లేదు.జిల్లా వాతవరణ పరిస్థితులకు తట్టుకునే విత్తనాలను ఎంపిక చేసి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన బాద్యత హార్టికల్చర్ అధికారులపై ఎంతైనా ఉంది.అయితే వేసవి పరిస్థితుల నేపధ్యంలో ప్రత్యేక ప్రణాళికతో అమలు చేసి కూరగాయల దిగుబడులు పెంచాల్సిన సంభది శాఖ అధికారులు అడుగడుగున విఫలమవుతున్నారని విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

### మండిపోతున్న ధరలు

ఇటీవల కురిసిన అకాలవర్షాలు,రికార్డు స్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో కూరగాయల ధరలు వి పరీతంగా మండి పోతున్నాయి.మార్కెట్‌కు కూరగాయల సరఫరా తగ్గి పోవడంతో వ్యాపాస్తులు ధరలను పెంచి అమ్మేసుకుంటున్నారు.అలాగే పంటలను చీడపీడలు ఆశించి దిగుబడులు తగ్గి పోతున్నాయని రైతులు చేబుతున్నారు.ఇప్పటికే బీరకాయలు పచ్చిమిర్చి ధరలు కిలో 100 పైగానే పలుకుతుంది.నిన్న మొన్నటి వరకు కిలో 20 రూపాయలు పలికిన ధర ఇప్పుడు 60 రూపాయలు పలుకుతుంది.అలాగే బెండకాయలు 60 రూ.వంకాయలు 80,క్యాలీప్లవర్ 70,ధర పలుకుతుంది.అలాగే చిక్కుడు కిలో 100 దాటింది.దీంతో నిన్న మొన్నటి వరకు కూరగాయలను కిలో చొప్పున కొనుగోలు చేసిన వినియోదారులు ఇప్పుడు పావు కేజీతోనే సరిపెట్టుకుంటున్నారు.కొందరైతే ధరలు పెరగడంతో కూరగాయలను కొనడమే మానేశారు.కొన్నళ్లపాటు పప్పు దినుసులతోనే సరిపెట్టుకుంటున్నారు వేసవిలో తీవ్రమయ్యే కూరగాయల కొరతపై అధికారలుకు ముందుచూపు లేక పోవడంతో ఇలాంటి పరిస్థితి ఎదురైందన్న అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

### రైతుల్లో అవగాహన కరువు

కూరగాయల సాగుపై రైతుల్లో అవగాహన కరువైంది దీంతో వాణిజ్య పంటలపై ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.పొరుగు రాష్ట్రాలు,ఇతర జిల్లా నుంచి కూరగాయలను భారీగా దిగుమతి చేసుకుంటున్నారు.దళారులు ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు జిల్లా అవసరాలకు అనుగునంగా కూరగాయల సాగును చేపడితే ఇలాంటి పరిస్థితి తలెత్తే అవకాశం ఉండదంటు న్నారు. అంతే కాకుండా వేసవి పరిస్థితులకు అనుగునంగా కూరగాయలను సాగు చేయాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించక పోవడంతో రైతులు ఆసక్తి చూపించడం లేదు. కొన్ని గ్రామల్లో కూరగాయల సాగులో అనుభవమున్న ఒకరిద్దరు రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు. అక్కడక్కడ కూరగాయలను సాగు చేస్తున్న ఎండలకు పంటలు వాడిపోవడం దిగుబడులు తగ్గడం వాతావరణ పరిస్తితుల్లో మార్పురావడం చీడ పీడలు ఆశించి తీవ్రంగా నష్టపోతున్నారు.దీంతో రైతులు కూరగాయల సాగుజోలికి వెళ్లడమే దండగ అనే భావనతో కనిపిస్తున్నారు.అసలు విషయం ఏమిటంటే పలు గ్రామాల రైతులు జిల్లా కేంద్రం,మండల కేంద్రాల నుంచే కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు.గ్రామాల్లో సాగు విస్తర్ణి పడిపోవడమే దీనంతటకు ప్రధాన కారణం అంటున్నారు... .

# నేరాలు-దారుణాలు

## పొంగులేటి పెక్లీలను చింపిన గుర్తుతెలియని వ్యక్తులు



మధిర,మే28ప్రభాతవార్త

మధిర పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి క్యాంపుకార్యాలయంలో ఉంచిన ఫ్లెక్సీలను, పూలకుండీలను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేసారు. ఆలస్యంగా తెలిసిన సమాచారం మేరకు కార్యాలయానికి వచ్చిన వ్యక్తులు తొలుత ఫ్లెక్సీలను చింపివేసి, ఆతరువాత ఇతర ఫర్నీచర్‌ను ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్న సమయంలో స్థానికులు గుర్తించి కేకలు వేయడంతో పారిపోయినట్లు పొంగులేటి ముఖ్యఅనుచరుడు డా.కోటరాంబాబు తెలిపారు. ఇలాంటి చిల్లర వేశాలు రాజకీయలలోని వారికి సరికాదని, పిరికిపందల్లా ఇలాంటి వ్యవహారాలను చేయడం సిగ్గుమాలిన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈసంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.

## రైల్వేస్టేషన్‌లో వృద్దుని మృతి

మధిర,మే28ప్రభాతవార్త



మధిర రైల్వేస్టేషన్ రెండవ ఫ్లాట్‌ఫాంపై రైళ్ళలో యాచకవృత్తి చేసుకునే సగ్గుర్తి శ్రీనివాసరావు అనేవృద్దుడు ఆదివారం ఉదయం మృతిచెంది పడిఉన్నట్లు జిఆర్‌పి హెచ్‌సి సోపర్లవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మృతుడు అనారోగ్య కారణాలతో కొంతకాలంగా బాదపడుతూ మధిర ప్రాంతంలో ఉంటున్నాడని, ఇతనిది తిరువూరు మండలం రోలుపడి గ్రామంగా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిఆర్‌పి ఎస్‌ఐ పి.భాస్కర్‌రావు కేసునమోదుచేయగా, సంఘటనాస్థలంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు హెచ్‌సి తెలిపారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

పెనుబల్లి రూరల్, మే 28, ప్రభాతవార్త:



కూతురే ఓ కొడుకై తన కన్న తండ్రికి తల కొరివి పెట్టిన సంఘటన పెనబల్లి గ్రామంలో ఆదివారం జరిగింది.వేంసూరు మండలానికి చెందిన బింగి నారాయణ ఇటీవల అనారోగ్యంతో ఉండటంతో తన ఇద్దరు కూతుళ్లను పెనుబల్లి గ్రామానికె చెందిన వారికి ఇచ్చి వివాహం చేయగా, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ పెద్ద కూతరు వద్ద ఉంటున్నారు. ఆదివారం నారాయణ మృతి చెందడం జరిగింది. తనకు కుమారులు లేక పోవడంతో కూతురే అన్ని తానై బండి వెంకటేశ్వర్లు సతమణి బండి వెంకట నర్సమ్మ తన తండ్రికి తల కొరివి పెట్టి దహన సంస్కారాలను నిర్వర్తించింది.గ్రామంలో ఒక మహిళ దహన సంస్కారాలు చేస్తుందని తెలియడంతో గ్రామంలోని ప్రజలు, గ్రామ పెద్దలు అంతిమ యాత్రలో భారీగా పాల్గొన్నారు. కూతురే ఒక కొడుకులా తండ్రికి దహన సంస్కారాలు నిర్వర్తించడంతో పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ అంతిమ యాత్రలో స్థానిక సర్పంచ్ భూక్యా థావు, సొసైటీ డైరెక్టర్ బొర్ర వెంకటేశ్వర్లు, చీపి వెంకటేశ్వర్లు, చిన్ని కృష్ణ, గౌడ సంఘం మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరారావు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

### తాళ్ళలేక యువతి ఆత్మహత్య

### వేధింపులకు పాల్పడిన 7గురు వ్యక్తులపై కేసు నమోదు

కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:

అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడడంతో....అట్టి వేధింపులు తాళలేక వివాహిత యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం నెమలిపురి తండాలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి..... నెమలిపురికి చెందిన యువతి సుమలత (26)ను ఆరేళ్ళ క్రితం గార్ల మండలం వస్త్రం తండాకు చెందిన యువకునితో పెళ్ళి చేశారు.వారికి ఇరువురు పిల్లలు కలరు.కాగా గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం భర్త, అత్త, మామ, బావ, ఆడబిడ్డ, ఇరువురు తోటికోడలు సుమలతను వేధించారు.ఆమె పిల్లలను ఆమె వద్దకు వెళ్ళకుండా ఇబ్బందులకు గురి చేశారు.వారి వేధింపులు తాళలేక అత్తవారింటి నుండి పుట్టింటికి నెమలిపురి వచ్చి తల్లిదండ్రులు తిరుపతి వెళ్ళగా ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతురాలి కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బాధ్యులైన 7గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ ఆదివారం తెలిపారు.

## జామాయల్ తోట దగ్దం- రూ. 2 లక్షల ఆస్తి నష్టం..



కల్లూరు, మే 28, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో రెడ్డి లక్ష్మయ్యకు చెందిన నాలుగు ఎకరాలు, రెడ్డి వెంకటేశ్వర్లుకు చెందిన రెండు ఎకరాలు, చినాల సుబ్బయ్యకు చెందిన రెండు ఎకరాలు, చినాల రాంబాబు వరిగడ్డి దగ్దమైనట్లు తెలిపారు. శనివారం అర్ధరాత్రి సమయంలో పొలాల్లో పంట అవశేషాలకు పెట్టిన నిప్పు గాలి ధుమారం వచ్చి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో ఎనిమిది ఎకరాల్లో ఉన్న జామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైంది. జామాయిల్ తోట వెంట ఉన్న వరిగడ్డి వాము కూడా పూర్తిగా దగ్ధమైనట్లు వారు తెలిపారు. రెవెన్యూ శాఖకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. చేతికందే దశలో జామాయిల్ తోట దగ్ధం కావటంతో రైతులు లబోదిబో మంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అన్నపురెడ్డిపల్లి, మే 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత బూర్గుడెం గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలోమృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. యస్.ఐ షాహిన తెలియజేసిన వివరాల ప్రకారం పాత బూర్గుడెం గ్రామానికి చెందిన తగిర్శి ఆదినారాయణ (45) శనివారం రాత్రి తన ద్విచక్రవాహనం యక్స్.యల్ పైయర్రగుంట నుండి ఇంటికి వస్తున్న క్రమంలో బూర్గుఎం శివారులో వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారని, కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మృత దేహాన్ని పోస్టుమార్టంకు పంపించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# వెంటవెంటనే ధాన్యం దించుకోండి,ఇబ్బంది కల్గించొద్దు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త*



కొనుగోలు కేంద్రాలనుండి తీసుకొచ్చిన ధాన్యం భస్తాలను వెంటవెంటనే దించుకున్నట్లైయితే లారీల తరలింపుకు సులభం అవుతుందని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంకరనాయక్ హామానీలకు సూచించారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం వద్ద ఇటీవల నిర్మించిన గోదాంకు ధాన్యం భస్తాలను తరలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించి హామానీలకు పలుసూచనలు, సలహాలు అందచేశారు.

# రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం

*దంతాలపల్లి, మే28, ప్రభాతవార్త*



బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని గాలికొదిలేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్ విమర్శించారు. ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభ సమయంలో కూడా రైతులు పండించిన ధన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బస్తాకు 10కేజిల చొప్పున తరుగు తీస్తూ సంబందిత అధికారులు, మిల్లర్లు వాటాలుగా పంచుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇదంతా రైతులు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ పూర్ణచందర్‌రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, ఉమేష్‌యాదవ్, రాణిరెడ్డి, వెంకన్న, శోభన్, బిక్షపతి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిపై కొడుకు దాడి

*తొర్రూరు రూరల్, మే28, ప్రభాతవార్త*

పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భూతగాదాలతో కన్నతండ్రిపై కొడుకు కత్తితో దాడిచేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెక్కొండ మండలం అమినా పురం శివారు టిక్యతండాకు చెందిన మాలోతు రాములుకు ఇద్దరు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాములు వద్ద ఉన్న మూడెకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా వాటా ఇవ్వలేదని తండ్రిపై కోపం పెంచుకున్న చిన్నకుమారుడు స్వామి తండ్రి రాములు బందువుల ఇంటికి వెళ్లొచ్చే క్రమంలో తొర్రూరు బస్టాండ్‌లో నెక్కొండ బస్సు ఎక్కుతున్న క్రమంలో స్వామి కత్తితో తండ్రి రాములుపై ఒక్కసారిగా దాడిచేసి బైక్‌పై పరారయ్యాడు. రాములు తలకు, చేతికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాములను వరంగల్ ఎంజిఎంకు తరలించారు.



# దీక్ష దివాస్‌ను జయప్రదం చేయండి

*తొర్రూరు రూరల్, మే28, ప్రభాతవార్త*



ఎన్నో పోరాటాల తర్వాత అనేకమంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన బౌగోళిక తెలంగాణలో ఆశించిన ఆకాంక్షలు నెరవేరలేదని దీనిపై జూన్ 2నుండి 12వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో తలపెట్టే దీక్షదివాస్‌ను జయప్రదం చేయాలని సంఘం ఉమ్మడివరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో ఉచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధిపొందుతుందన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్ 2నుండి దీక్షలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు లాంటి నిరసనలు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, యాకయ్య, బాలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దశధిన ఖర్మకు హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త*



మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన గోరంట్ల భద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాధంలో తమిళనాడు రాష్ట్రంలో మృతి చెందిన విషయం విధితమే.కాగ ఆదివారం మండలంలోని పార్వతమ్మగూడెం ఎంకెఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన దశదిన ఖర్మకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,సతీమణి సీతామహాలక్ష్మి దంపతులు హాజరై గాయిత్రి గ్రూప్ ఆఫ్ కంపెని అధినేత వద్దిరాజు కిషన్‌రావు,స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,నెల్లికుదురు భారాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, తేళ్ళ శ్రీను, విజయ్ యాదవ్, చిన్న మల్లన్న,శ్రీనివాస్‌రెడ్డి, సుమన్‌తోపాటు పలువురు నాయకులతో కలిపి మృతుని చిత్రపటానికి పూలుచల్లి ఘన నివాళ్ళర్పించారు.

# గుండెపోటుతో మహిళ మృతి

*ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన గంజి ఆహాల్య (65) ఆదివారం హాటాత్తుగా వచ్చిన గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇదిఇలా ఉంటే గత ఇటీవల మృతురాలు భర్త గంజి నరసింహారెడ్డి గుండెపోటుతో మృతిచెందటం భార్యభర్తలకు విదిరాసిన గీత గుండెపోటు వెంటాడింది. గతంతో గుండె పోటుతో తండ్రిని కొల్పొగా, నేడు తల్లి గుండెపోటుకు గురై మృతి చెందటంతో మృతుల కుమారులు వెంకట్ రెడ్డి, చందం రెడ్డిలతోపాటు భందువులు కన్నీరుము న్నీరుగా విలపిస్తున్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నగదు అందజేత

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ ఐదు వేల పదహారు రూపాయలు గుడి నిర్మానానికి తనవంతు సహాయంగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, కోల విజయ్ గౌడ్, ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ ద్వారా దేవాలయ కమిటీకి అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన చిలుక సతీష్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# ముఖరా కే గ్రామం సందర్శన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పాలకవర్గం ఎంపీపీ తోట నారాయణ, ఎంపీడీవో నీరజ అధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు సాధించిన జిల్లా అదిలాబాద్ ముఖరా కే గ్రామన్ని అదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అ గ్రామంలో పలు పనులను పరీ శీలించి ముఖరా కే గ్రామ సర్పంచ్ మీనాక్షి గాడ్గే గ్రామంలో అభివృద్ధి చేసిన పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారద లింగారెడ్డి, ఉపసర్పంచ్ ముస్తాఫా,కార్యదర్శి నరేష్,కో ఆప్షన్ సభ్యులు, వార్డుసభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ పండుగ

*నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని పెద్దచెర్వు కట్టపై మొండి చింతవద్ద ఉన్న గంగమ్మ గుడిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అద్యక్షులు కావటి యాకన్న,పెద్దమనిషి మంచాల వెంకన్న నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ పండుగను పురష్కరించుకుని వేకువ ఝామున గంగమ్మ గుడిని పూదించి,ఆపై గంగమ్మకు యాదవ భక్తులు డప్పుచప్పుల్లు నృత్యాలతో భక్తిశ్రద్దలతో మొక్కులు చెల్లించుకునుటకు అధికసంఖ్యలో పాల్గొని, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ పండుగను పురష్కరించుకుని మండల కేంద్రంలోని వాడల్లో ఓం శక్తి అమ్మవారి భక్తుల విన్యాసాలు,పాటలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త*



మండలంలోని మునిగలవీడు శివారు జయరాం తండాకు చెందిన గుగులోతు జేత్యాకు చెందిన దుక్కిటెద్దు ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు బాదితుడు జేత్యా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....రోజు మాదిరిగానే ఆదివారం మేతమేసుకుంటూ పోయిన దుక్కిటెద్దుకు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్ వైర్లు తాకడంలో విద్యుత్‌షాక్‌కు గురై రూ.60వేల విలువైన అరకమీది దుక్కిటెద్దు మృతిచెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ నల్లాని నవీన్‌రావు బాదితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ..దిశలో తాము కృషిచేయనున్నట్లు తెలిపారు.

# కవి సమ్మేళనంలో రాజిరెడ్డి దంపతులకు సన్మానం

*ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన శీలం రాజిరెడ్డి దంపతులకు షిర్డీసాయి



ఆధ్యాత్మిక సేవాసమితీ ఆధ్వర్యంలో శ్రీషిరిడి సాయినారాయణ బాబా ఆశ్రయం సాయిబాబా సన్నిదిలో శనివారం రాజిరెడ్డి దంపతులకు సన్మానంను సాహిత్య కవి సమ్మేళన నిర్వాహకులు నిర్వహించారు. నిర్వాహకులు ఇచ్చిన అంశం దైవభక్తి..దేశభక్తి సమ్మిళితం చేసి ఊహించని రీతిలో అందరికన్న బిన్నంగా కవిత రాసి కవితాగానం చేసినందుకుగాను ఈ అరుదైన అవకాశం దక్కింది.కాగ మండలానికి కవి దంపతులను పలువురు మేదావులు అభినందిస్తున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### -ఎన్టీఆర్ విగ్రహానికి నివాలులర్పించిన కొండబాల,లింగాల

*మధిర,మే28(ప్రభాతవార్త*

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ సిఎం స్వర్గీయ నందమూరితారకరామారావు శతజయంతి వేడుకలను ఆదివారం మధిర మండలంలో పట్టణంలో, గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలో పట్టణకమిటి ఆధ్వర్యంలో తొలుత పార్టీకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్‌ను కట్‌చేసి ఆయన విగ్రహానికి నివాలుర్పించారు. అనంతరం ర్యాలీగా పట్టణంలోని రైల్వేగేటు ప్రాంతంలో, అంబేద్కర్‌సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్‌విగ్రహాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలనాదక్షతతో దేశంలో,ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపును తీసుకువచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. వేళ్ళూనుకుపోయిన రాజకీయ ఆధిపత్యపు పోకడలకు చెరమగీతం పాడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి సంక్షేమపథకాలను ప్రజలు అందించడంతో పాటు పేద,బడుగు, బలహీన వర్గాలకు రాజకీయరంగంతో పాటు అన్నింటిలో సముచిత స్థానం కల్పించిన ప్రజానాయకుడు అన్నారు. తెలుగుప్రజలు



గరి ్వంచేవిధంగా చేసిన ఆయన పాలన, నటసార్వభౌమునిగా ఆయన కళారంగానికి చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ఈయనకు భారతరత్నను కేంద్రప్రభుత్వం ప్రకటించాలని, ఆయన శతజయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో వంకాయలపాటి నాగేశ్వరరావు, రావికోటేశ్వర రావు, వంగాలరామకోటి, గడ ్డంరమేష్, గద్దలప్రకాశ్,వీరమాచినేని అశోక్, పాశంరామనాథం, ,మాదలనరసింహారావు, గూడెల్లి నాగేశ్వరరావు తదితరులున్నారు.

***బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో :***



భారతరాష్ట్రసమితి ఆధ్వర ్యంలో ఎన్టీఆర్ జయంతివేడుకలను నిర్వహించారు. పట్టణంలోని రైల్వేగేటుప్రాంతంలో ఉన్న ఎన్టీవిగ్రహం వద్ద నిర్వహించిన ఈకార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కనుమూరి వెంకటేశ్వర రావు, గుర్రంరామారావు, మల్లాదివాసు, వైవి. ఆప్పారావు, బిక్కికృష్ణప్రసాద్, బివిఆర్,రంగిశెట్టి కోటేశ్వరరావు,కొంతారిరాఘువ,వాసిరెడ్డినాగేశ్వరరావు,కర్నాటిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనిలో కార్యదర్శులదే రాజ్యం

### -ఆ మూడు గ్రామాలేనా.. మిగతా గ్రామాల్లో జరిగాయా..-ఉపాధిహామిలో తిమింగలం అధికారి ఎవరు-ఆడిట్‌లో బయటపడ్డ అవినీతి భాగోతం

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతంలో గత ప్రభుత్వం ప్రజలకు మహాత్మగాంధీ ఉపాధిహామి పథకం ద్వారా పనికల్పించాలనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని అమలు చేసింది. అయితే గతంలో ప్రతి గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌తోపాటు కొన్ని గ్రామాలకు టెక్నికల్ అసిస్టెంట్, మండలస్థాయిలో ఎపివోలను నియమించి వారి ద్వారా ప్రజలకు ఉపాధి పనులను చేపట్టేవారు. ఇది ఇలా ఉండగా 2019నుండి 2022 వరకు జరిగిన ఉపాధిహామి పనులల్లో భారీమొత్తంలో అక్రమాలు జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గ్రామాలల్లో సర్వే చేసిన క్రమంలో బయటపడ్డాయి. కంబాలపల్లి, మొట్లతండ, సంద్రల్లగూడెం, సికింద్రబాద్‌తండా, రెడ్యాల, నడివాడ, గడ్డిగూడెం తండా ఇలా అనేక గ్రామాలల్లో పాత పనులకు కొత్తబిల్లులు చేసినట్లు



ఆడిట్‌లో వెల్లడైంది. అంతేకాకుండా ఆయా గ్రామాలల్లో కొంతమంది ప్రజలు గుంపుగా ఏర్పడి వారి ద్వారా పనులు చేయించగా ప్రజలకు ఉపయోగంలేని పనులు చేయడమేకాకుండా ఆ గ్రూపులో సభ్యులు ఉపాధిహామి పనులకు రాకున్నప్పటికీ ఆ రోజు ఒక్కొక్క సభ్యునిపేరు మీద పనులకు హాజరైనట్టు మస్టర్‌లలో హాజరు నమోదు చేసి బిల్లులు చేసినట్లు చర్చ జరుగుతుంది. వీటికి కారణం ఆ గ్రామాలకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్‌గా, సిసిగా, మండల ఇంచార్జ్ ఎపివోగా విధులు నిర్వహించిన వ్యక్తే గ్రామ కార్యదర్శుల సహకారంతో ఈ బాగోతం నడిపినట్లు ఆడిట్‌లో తేలింది. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని మిగతా గ్రామాలల్లో ఇలాగనే అవినీతి అక్రమాలు జరుగవచ్చునే చర్చ గ్రామస్థాయి ఉపాధి కూలీలలో జరుగుతుంది. అయితే ఆ ఇంచార్జ్ ఎపివోగా విదులు నిర్వహించిన వ్యక్తికి ఆడిట్‌లో భాగోతం బయటపడడంతో సుమారు 2లక్షల రూపాయలు రికవరి పేరుతో జరిమానా విదించినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు అన్నిగ్రామాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధిహామి పథకంపై విచారణ చేస్తే మరింత అవినీతి బాగోతం బయటపడే అవకాశాలు ఉంటాయని ఆవిధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు అధికారులను కోరుతున్నారు.

# ఉద్యమకారులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

*మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన అనేక మంది ఉద్యమకారులను, ప్రజాసంఘాలను, ఉద్యమ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెలపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం వీరభవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లాకార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్దిఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్టసాధన కోసం అనేక ఇబ్బందులకు, కష్టనష్టాలకు ఓర్చి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం



గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సింగరేణి, ఆర్టిసిలాంటి అనేక కార్మికుల సంఘాలను ఉద్యమంలో భాగస్వామ్యం చేసి ఉద్యమానికి వెయ్యిఏనుగుల బలాన్ని ఇచ్చిన విషయాన్ని మరిచిపోరాదన్నారు. తెలంగాణ రాష్ట్రసాధనలో సిపిఐ కార్యకర్తలు ముందువరుసలో నిలిచారని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నట్లు తెలిపారు. అనేక మంది కేసుల పాలైయ్యారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం పునరాలోచించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో అందరిని భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బిజయసారధి, బి.అజయ్, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, కట్టబోయిన శ్రీనివాస్, పాండురంగాచారి, వరిపెల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న, పొగుల శ్రీనివాస్, రేషపల్లి నవీన్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే రద్దు

*మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డేను అనివార్య కారణములచే తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజలు విజ్ఞప్తులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రావోద్దని కోరారు.




## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



*బోనకల్ ప్రభాతవార్త:*

విశ్వవిఖ్యాతి నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలను ఆదివారం బోనకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందమూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల వ్యాపించ చేసిన ఘనుడు ఎన్టీఆర్ అని, తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను మర్చిపోరని అన్నారు. తెలుగు దేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావటమే కాకుండా ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి పరిపాలన కొనసాగించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, అలాంటి తారక రామారావును భారతరత్నతో సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, బండి రామారావు, గంగుల శ్రీనివాసరావు, గుడిమళ్ళ గోపి, చల్లగుండ్ల శ్రీనివాసరావు, రావుట్ల కోటాచారి, బాధవత్ గాంగ్, కళ్యాణపు సతీష్, భూక్య బాలకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 4న ఛలో కొత్తగూడెం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



*బోనకల్ ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్4న కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా గర్జన బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏఐటియూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. రాపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జూన్ 4న కొత్తగూడెంల ప్రకాశం స్టేడియంలో జరగనున్న ప్రజా గర్జనకు వేలాదిగా తరలి రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం కోసమే ప్రజా గర్జన చేపట్టామన్నారు. జనరల్ బాడీ అనంతరం ప్రజా గర్జన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకన పవన్, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు కొనకోళ్ల శైలేంద్రచారి, సాధన పల్లి అమరునాథ్, మండల నాయకులు ఏనుగు రవి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

*కురవి, మే28, ప్రభాతవార్త*

మండలంలోని బలపాల గ్రామంలో ఎన్టిఆర్ 100వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఎన్టిఆర్ గ్రామ అసోసి యేషన్ అధ్యక్షుడు నామా పద్మాకర్ మాట్లాడుతూ.. ఎన్టిఆర్ ఒక తరానికి మార్గదర్శకుడిగా పనిచేశారని, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ప్రధాన ఆస్పత్రిలో మోకాలు చిప్ప మార్పిడి శ్రస చికిత్స విజయవంతం

### - అభినందించిన డైరెక్టర్ (పా) బలరాం

కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో మోకాలు చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స జరిగిన పేషెంట్ కృష్ణమూర్తిని డైరెక్టర్ (ఫా) బలరాం ఆదివారం సీఎంవో వెకంటేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. శస్త్ర చికిత్స చేయడానికి ప్రోత్సహించిన సీఎంవోతో పాటు డాక్టర్ల బృందం డాక్టర్ విక్రం, డాక్టర్ రేష్మ, డాక్టర్ సువర్ణరేఖ, ఆర్థో సర్జన్స్ డాక్టర్ నాగరాజు, అనెస్తిషియా డాక్టర్ కృష్ణమూర్తి, ఓటీ సిబ్బందిని అభినందించారు. అదే విధంగా సీఎంవో మన ఆస్పత్రిలో ఇటువంటి సర్జరీలు చేయడానికి కావాల్సిన పరికరాలను యాజమాన్యం సమకూరుస్తుందని అన్నారు. మున్ముందు కూడా ఇలాంటి సర్జరీలు జరిగేలా చూడాలని, కార్మికులు, వారి కుటుంబ సభునయల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వెల్డర్ ట్రైనీ రాత పరీక్ష

కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న 43 వెల్డర్ ట్రైనీ కేటగిరి1 పోస్టులు ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 34 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 32 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష నిర్వహణ పూర్తిగా కంప్యూటర్ ద్వారా మానవ ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా, చట్టబద్దంగా, సెక్యూరిటీ, విజిలెన్స్, సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. ముందుగా అభ్యర్థుల ఆధార్‌కార్డులోని వివరాలను పరిశీలించి మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఈ పరీక్షా కేంద్రాన్ని జీఎం పర్సనల్ బసవయ్య, డిజీఎం విజిలెన్స్ శాస్త్రీ, సెక్యూరిటీ జనరల్ మేనేజర్ హనమంతరావులు పర్యవేక్షించారు. సింగరేణిలో ఏ ఎంపిక ప్రక్రియ అయినా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లైతే వెంటనే వాటి ఆధారాలతో కూడిన సమాచారాన్ని చీఫ్ విజిలెన్స్ అధికారికి కానీ, డైరెక్టర్ (పా)కు అందించాలని చెప్పారు. ఈ పరిశీలనలో డీజీఎం పర్సనల్‌లు ధన్పాల్ శ్రీనివాస్, వేణుగోపాల్, ప్రిన్సిపాల్ శారద, ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్, సీనియర్ పీవోలు సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యుగపురుషుడి శతజయంతి ఉత్సవం

### - ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన నియోజకవర్గ టీడీపీ శ్రేణులు

కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:





టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీగ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా 7హిల్స్ వద్ద ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి, మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంఅక్కడ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆరాధ్య దైవం సినీ రంగంలో రారాజుగా వెలుగొంది, వివిధ పాత్రల్లో నటించి ఎప్పించి ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం రాజకీయ పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పేద వారికి రూ.2 కే కిలో బియ్యం, భూమిసిస్తు రద్దు, రూ.50కే కరెంట్, ఆడపడుచులకు ఆస్తిలో హక్కు మొదలగు అనేక సంక్షేమ పథకాలు తొమ్మిది నెలల్లోనే పార్టీ స్థాపించి అధికారం చేపట్టారన్నారు. రాజకీయాల్లో పెనుమార్పు తీసుకొచ్చిన నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి, వివిధ ఏరియాల్లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ దొర, అన్నెం శ్రీనివాస్, రమణారావు, సర్వర్, శరత్, ఎండీ అక్బర్ పాషా, మండవ సురేష్, రాజీగౌడ్, తాజ్, ఆనంద్, కోటయ్య, మహిళా నాయకులు దుర్గా, అంజిబాబు, ప్రకాష్ గౌడ్, ఆర్‌కే ప్రసాద్‌లు పాల్గొన్నారు. టీడీపీలోకి కనుకుంట్ల కుమార్ రాకతో కొత్తగూడెం నియోజకవర్గంలో అందరి చూపు టీడీపీ వైపు మళ్లింది. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నారు. కనుకుంట్ల నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం అవుతున్న తరుణంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఇతర పార్టీల నాయకులు పాల్గొని ఎన్టీఆర్ జయంతి చేస్తున్నారు.

# ముగిసిన వేసవి నృత్య ప్రదర్శన వేడుకలు

### - పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:




సత్తుపల్లి సింగరేణిక్వార్టర్స్‌లో డాన్స్ మాస్టర్లు గణేష్, సాగర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి నృత్య శిక్షణా తరగతులు ముగిశాయి. శనివారం రాత్రి జరిగిన ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, పీవో వెంకటాచారీలు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణ పొందిన వారిని అభినందించారు. ఈ వేసవిలో బయట తిరగకుండా నెల రోజులు క్రమశిక్షణతో డాన్స్ నేర్చుకున్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. డాన్స్ మాస్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రంథాలయం చైర్మన్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్‌కూచంపూడి మ హేష్, ఏఎంసీ చైర్మన్ వనమా వాసు, కిస్టారం పీవో రామకృష్ణ, జేవీఆర్‌వోసీ పిట్ సెక్రటరీ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు అండగా గడల

### - బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు రవికుమార్

కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:



జిల్లాలో జిల్లా కేంద్రంగా చేసుకొని హెల్త్ డైరెక్టర్ పదవిలో ఉన్న గడల శ్రీనివాస్ అసాంఘిక శక్తులకు అండగా నిలుస్తున్నారని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ ఆరోపించారు. ఆదివారం బూడిదగడ్డ బస్తీలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజులుగా ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని కలుషితం చేసేందుకు కొన్ని అసాంఘిక శక్తులను గడల పెంచి పోషిస్తున్నాడని ఆరోపించారు. ఆయన పర్యటన సందర్భంగా ఎవరైతే ఫ్లెకీనసలు, ర్యాలీలు నిర్వహిసానతరో వారు సోమవారం త్రీ టౌన్ పోలీసుల పరిధిలో ఓ ఇంట్లో చొరబడి విచక్షణా రహితంగా ఒక వ్యక్తిపై దాడి చేశారని ఆరోపించారు. సదరు వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిరానయదు అందడంతో పాటు దాడిలో పాల్గొన్న గడల అనుచరుల పేర్లు ఫిర్యాదులో ఉన్నాయని చెప్పారు. కేసును నీరు కార్చేందుకు నింధితులను కేసు నుంచి కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. స్వలాభం కోసం, రాజకీయ కాంక్ష కోసం ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలా చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, సిద్దంకి మల్లేష్, అల్లకొండ శరత్, రాయకుల శంకర్‌లు పాల్గొన్నారు.

# అక్షరాల అరకోటికి అమ్మిన ప్రభుత్వ భూమి...

## - రియల్ ఎస్టేట్‌గా మారిన మండల కేంద్రం
## - చోద్యం చూస్తున్న అధికారులు

*చంద్రుగొండ, మే 28 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండల కేంద్రంలోని సాయికృష్ణ పెట్రోల్ బంక్‌ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్‌గా మార్చి కోట్ల రూపాయలు కూడబ ెట్టు కుంటున్నారు. అధికారు లకు ఆ మ్యామ్యాలు ముట్టజెప్పి రికార్డుల్లో ఎక్కించి ఏకంగా ఇంటి నంబర్లు తీసుకొని పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. అసలు ప్రభుత్వ భూమి అని తెలిసినా ఎలా కొంటున్నారు అని ఆరా తీయగా ఆసక్తికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... అ య్యన్నపాలెం ఆనుకొని తహ సీల్దా ర్ కార్యాలయం చుట్టు పక్కల వ ందల ఎకరాలు ప్రభుత్వ భూమి



ఉన్నట్లు అధికారులకు నివేదిక అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ భూములన్నీ కొందరు ఆక్రమించుకొని మరి కొందరు ఆ భూమిని పండించుకొని జీవనం సాగిస్తున్నారు. ఒక్కసారిగా మండల కేంద్రంలో భూమి రేట్లు అమాంతం పెరిగిపోవడంతో కొందరి ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆ స్థలాల్లో రేకులు షెడ్లు నిర్మించుకొని సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లించి ఇంటి నంబర్లు తీసుకొని వాటిని అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ భూమిని ప్లాట్లుగా మార్చి దానిలో ఓ షెడ్లు ఏర్పాటు చేసి ఆ ప్లాట్‌ను 20 రోజుల క్రితం రుద్రంపూర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగికి కుంట రూ.10 లక్షల చొప్పున సుమారు ఆ ప్లాట్‌ను అరకోటికి అమ్మినట్లు చుట్టుపక్కల వారు తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పటికే అడ్వాన్సుగా రూ.15 లక్షలు లావాదేవీలు జరిగినట్లు సమాచారం. మిగిలిన మొత్తాన్ని మరో నెలలో ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలు క్రయ విక్రయాలు చేస్తున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని, స్వాధీన పర్చుకొని అదే విధంగా గతంలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవనాలకు ఇంటి నంబర్లు ఎవరిచ్చారు ఆ అధికారుల బండారం బయటపెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇంటి నంబర్ల వివరణపై కార్యదర్శిని వివరణ కోరగా.. ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న భవనాలకు షెడ్లకు ఇంటి నంబర్లు నేను వచ్చిన దగ్గర నుంచి ఇవ్వలేదని, అదే విధంగా వివాదంలో ఉన్న భూమిలో నిర్మించిన షెడ్లను సైతం ఇవ్వలేదని ఆయన తెలిపారు.




# ఘనంగా కొత్వాల వివాహ వార్షికోత్సవం

*పాల్వంచ, మే 28 - ప్రభాతవార్త:*



డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు 36వ వివాహ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొత్వాల దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు ఆధ్వర్యంలో కొత్వాల దంపతులను పూలబొకే శాలువాలతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. పాత పాల్వంచలోని మైసమ్మ తల్లి దేవాలయంలో కొత్వాల దంపతులు పూజలు చేశారు.

# ముక్కెర నరేందర్ జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్

## - విజేతలకు బహుమతలు అందించిన ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం సీతంపేట పంచాయతీలో కీర్తిశేషులు ముక్కెర నరేందర్ జ్ఞాపకార్థం యూత్ నాయకులు ఏర్పాటు చేసిన వాలీబాల్ ఫైనల్ టోర్నమెంట్‌లో సింగభూపాలెం టీం కరివారిగూడెం టీములు పోటీ పడగా కరివాగూడెం గెలుపొందింది. మొదటి బహుమతిగా 10 వేలు, రెండవ బహుమతిగా సింగభూపాలెం టీమ్‌కి రూ.5 వేలు నగదును టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. శారీరక దృఢత్వం ఆటలు బాగా ఆడటం వల్ల శారీరకంగా శ్రమ కలుగుతుందని, కాబట్టి ఎముకలు కండరాలు పెరుగుదలకు మంచి రక్త ప్రసరణకు వయసుకు తగ్గ బరువు అలాగే మెదడు గుండె చక్కగా పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా పద్మావతి, భూక్యా దస్రు, పెద్దమళ్ల నాగేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, శ్రీకాంత్, ముక్కెర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాలయం గోశాలకు వరిగడ్డి కట్టలు వితరణ

*పాల్వంచ, మే 28 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న శ్రీ దశావతారముల శ్రీ సీతారామాలయంలో ఉన్న గోశాలకు వంద వరిగడ్డి కట్టలు తోట సత్యనారాయణ స్వర్ణ దంపతులు చిన్నారులు దివ్యశ్రీ, లేఖశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ పండితులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

*కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:*

నతవిఖ్యాత సార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా పాత కొత్తగూడెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ కొనియాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోనేరు చిన్నితో పాటు నిమ్మగడ్డ శ్రీను, బాబురావు, శరత్, రావిరాంబాబు, ఎస్‌కే మసూద్, కొదురుకాపక రాఘవేంద్రప్రసాద్, ఆవాల శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.





# వడ దెబ్బకు గుర్రై వన సేవకుడు మృతి

*ఆత్మకూర్ఎస్, మే 28, ప్రభాతవార్త:*

ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ కు చెందిన ఉపాధిహామీ వనసేవక్ గంపల దేవదాసు(58) వడదెబ్బ సోకి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవదాసు గత రెండేళ్లుగా గ్రామంలోని హరితహారం పల్లె ప్రకృతి వనం మొక్కలకు సేవకులుగా పనిచేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎండల్లో సైతం మొక్కలకు నీళ్లు కాకుండా తరచుగా పనులు చేస్తున్నాడు. గత రెండు రోజులుగా వడదెబ్బ సోకి అస్వస్థకు గురయ్యాడు. దేవదాసు మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ గంపల దావీదు పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ అసిస్టెంట్ రాము సందర్శించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతులు దేవదాసు కు భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు.

# ఎస్ఐ శ్రీకాంత్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజలు

*పెన్‌పహాడ్, మే 28, ప్రభాతవార్త:*

స్థానిక ఎస్సై బత్తిని శ్రీకాంత్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రజలు, నాయకులు అధికారులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తున్న తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేసవి కాలంలో ఊర్లకు వెళ్లేవారు పోసులకు సమాచారం అందించి వెళ్లాలని దీంతో వారు తిరిగి వచ్చేవరకు వారి గృహాలకు రక్షణ కల్పించడం జరుగుతుందని కొత్త వ్యక్తులకు నమ్మొదని అలాంటి వారు తారస పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# ఉమా సంగమేశ్వర ఆలయంలో అలజడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఉమా సంగమేశ్వర ఆలయంలో శనివారం సాయంత్రం ఆలయ పూజారిని, భక్తురాలును దుర్భాషలాడి పూజాసామాగ్రిని ధ్వంసం చేసిన ముగ్గురు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆదివారం బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి .. సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఉమా సంగమేశ్వర ఆలయంలో గల 15 సంవత్సరాలుగా గ్రామస్తులు, భక్తులు పూజలు నిర్వహిస్తూ ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. సీతారాంపురం గ్రామానికి చెందిన



దర్శి సాంబశివరావు కుమారులు దర్శి వెంకటచౌదరి, దర్శి సాయి, అనే ముగ్గురు వ్యక్తులు శనివారం సాయంత్రం ఆలయం వద్దకు వచ్చి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు రాఘవశర్మను దుర్భాషలాడుతూ ఆలయం నుండి బయటకు నెట్టి వేసి ఇక్కడ పూజలు నిర్వహించవద్దని హోమగుండాన్ని కాలితో తన్నారని అర్చకుడు కే.రాఘవశర్మ, భక్తురాలు ఎం.సరోజిని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేవాలయంలో ఉన్న పూజాసామాగ్రిని చిందరవందరగా బయటకు విసిరేశారని, ఇక్కడ పూజలు నిర్వహిస్తే ఆలయాన్ని ధ్వంసం చేస్తామంటూ బెదిరించారని మహిళ అని చూడకుండా అసభ్యంగా ప్రవర్తిం చాడని భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆలయంలో అలజడి సృష్టించిన ముగ్గురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.




## ఆదివాసీ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఆధార్ సొసైటీ జాతీయ అధ్యక్షులు గొంది వెంకటం ˜మణ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో రెండవ రోజు జరుగుతున్న క్రీడలను పరిశీలించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువతరం ఆదివాసీలలో కూడాఅంతర్గీనంగా దాగి ఉన్న క్రీడలకు బయటకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ క్రీడా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసినటువంటి ఫిజికల్ డైరెక్టర్లు, సుమారు 1500ల మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని ప్రభుత్వాలు ఆదివాసీ క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకం ఇచ్చి ముందు భవిష్యత్తులో అనేక పతకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సొసైటీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు, క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు, కొండ్రు వీరస్వామి, వీసాల కృష్ణయ్య, పెండగట్ల కృష్ణయ్య, పోలెబోయిన వెంకటేశ్వర్లు, వర్సా లక్ష్మణ్, సుధారాణి, ఉమాదేవి, వసంత్,



భద్రాద్రి ఆదివాసీ సమితి సభ్యులు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివాసీ ఎంప్లాయిస్ పాల్గొని స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా ఉత్సవాలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో విలువిద్య, ఇతర వ్యాయామ క్రీడలు బాలురకు బాలికలకు, సీనియర్స్ రెండో విడత విభాగాలలో నిర్వహిస్తున్నామని సోయం కన్నారాజు తెలిపారు.

## జ్వర పీడితులకు వై.ఎస్.ట్రస్ట్ వితరణ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు సోకి బాధపడుతున్న రోగులకు యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు, కొబ్బరిబోండాలను పంపిణీ చేశారు. సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య మాట్లాడుతూ .. దుమ్ముగూడెం గ్రామంలో ఇటీవల డెంగ్యూ, మలేరియా జ్వరాల భారిన పడి బాధపడుతున్న 22 కుటుంబాలకు యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరుసహాయం చేశారని ఆపదలో ఉన్న వారిని వైఎస్ ట్రస్ట్ అన్ని విధాల ఆదుకుంటుందని, కరోనా సమయంలో కూడా వేలాదిమంది నిరాశ్రయులకు భోజనాలను ట్రస్ట్ అందించిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బర్రి నర్సింహారావు, చుక్కా గణేష్‌రెడ్డి, బైరెడ్డి సతీష్, ఎస్.త్రినాధరావు, దల్లి వేణుబాబు, కర్రి రవీంద్రకుమార్, మునలి రాంబాబు, నూకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకుండా అవమానించారు :పాయం

చర్ల ప్రభాతవార్త: నూతన పార్లమెంటు భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతిని ఆహ్వానించకుండా అవమానించడం రాజ్యాంగ విరుద్ధమేనని పాయం సత్యనారాయణ అన్నారు. భారత నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి భారత దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి మర్ము చేతులు మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టకుండా ఆర్ఎస్ఎస్ సూచన మేరకు ఆదివాసులు ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా ప్రధానమంత్రి వ్యవహరించారని విమర్శించారు. ఆర్టికల్ 79 పార్లమెంట్ యొక్క స్వరూపాన్ని వివరిస్తుంది. రాష్ట్రపతి, లోక్ సభ, రాజ్యాంసభలను కలిగి ఉండే యూనియన్‌కు ఒక పార్లమెంటు ఉంటుందని, ఈ సభలను వరుసగా కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ 2 హౌస్ ఆఫ్ పీపుల్ అని పిలుస్తారు. ఇందులో ప్రధాని ప్రస్తావన లేదు. కాబట్టి రాష్ట్రపతి మాత్రమే పార్లమెంటుకు సర్వాధికారి, కావున పార్లమెంటును రాష్ట్రపతే ప్రారంభించాలని, తెర వెనుక మనువాద సిద్ధాంతం నడిపిస్తూ పైగా ఆదివాసీలకు మహిళలకు పెద్దపీట వేస్తున్నాం మహిళలను గౌరవిస్తున్నాం అనే మాటలు పార్లమెంటు భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తేటతెల్లమైందని అర్థమవుతుంది. షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కూడా సంస్థలకు అప్పగిస్తూ ఆదివాసీ ప్రాంతాలను విచ్ఛిన్నం చేస్తూ భారతదేశ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. యావత్ భారతదేశంలో 10 కోట్ల ఆదివాసీలకు భాజపా పూర్తిగా వ్యతిరేకమని స్పష్టంగా అర్థమవుతుంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో షెడ్యూల్ చట్టాలను జీవోలను సుప్రీం కోర్టు ద్వారా రద్దు చేస్తూ విద్యా ఉపాది అవకాశాలు రాకుండా అడ్డుకుంటుందని పూర్తిగా ఏజెన్సీ ఆదివాసులు రిజర్వేషన్‌కు పూర్తి వ్యతిరేకమని అన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ శత జయంతి





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు శతజయంతిని దుమ్ముగూడెం మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లక్ష్మీనగరంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేద బడుగు, బలహీన వర్గాలకు ఎన్‌టీఆర్ ఎన్నో సేవలు అందించారని ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు అన్నారు.అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి ప్రసాద్, కొర్సా లక్ష్మయ్య, సోందె వీరస్వామి, శ్రీరాములు, భాస్కరాచారి, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగర్జన సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

### -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన సభతో అయినా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక, నర్సాపురం, రామారావుపేట, సీతారాంపురం తదితర గ్రామాలలో ఆ పార్టీ శాఖ సమావేశాలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ .. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ ప్రజాగర్జన చేపట్టిందని, ఈ



ప్రజా గర్జన సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు, ప్రజలకు చేరవలసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. దుమ్ముగూడెం మండలంలో అనేక ప్రజాసమస్యలు ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సమావేశాల్లో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కుంజా శ్రీనివాసరావు, బల్లా సాయికుమార్, నోముల రామిరెడ్డి, గుమ్మడి రమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ములకపాడు నుండి కొత్తపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులలో నాణ్యత లోపించిందని రహదారి నిమిత్తం నిర్మించిన కల్వర్టులు నాసిరకంగా ఉన్నాయని అటవీ ప్రాంతంలో నిలిచిపోయిన పనులకు అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో పెద్దఆర్లగూడెం గ్రామం శివారులో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న ప్రగతిశీల రైతు సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం మాట్లాడుతూ .. ఇటీవల నిర్మించిన ములకపాడు -కొత్తపల్లి రహదారి నిర్మాణ పనులపై ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించాలని నాసిరకంగా నిర్మించిన కల్వర్టులపై గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు ముద్దరాజు, భీమయ్య, శంకర్, రమేష్, రామచిట్టి, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయంపై కేంద్రం నిర్లక్ష్యం తగదు

మరిపెడ, మే28, ప్రభాతవార్త : గిరిజన విశ్వవిద్యాలయంపై కేంద్రం నిర్లక్ష్యం తగదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల ఏర్పాటుపై మంత్రి సత్యవతిరాథోడ్ పలు దఫాలుగా కేంద్రానికి లేఖలు రాసినా ఎలాంటి స్పందన లేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బాజాపా ఎంపిలు, ఎమ్మెల్యేలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గవర్నర్‌కి అధికారాలు ఉన్నా గిరిజనుల సమస్యలపై ఏనాడు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ విద్యార్థి నాయకులు పవన్, విజయ్, శ్రీనివాస్, శశి, హేమ, వంశీ, రాకేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన నగర మేయర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ నందు ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సీనీ యాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తన ప్రెసిడెంట్ జైతాళ్లూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ.. రాజకీయ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందరికీ నచ్చే అరుదైన వ్యక్తి అని కీర్తించారు. వారి శతాబ్ది ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని, తెలుగు వారికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణమూర్తి, అడ్వకేట్ బసవ పున్నయ్య, ఆర్‌జెసి కృష్ణ, మందడపు సుధాకర్, డిసిసిబి డైరెక్టర్ పునుకోల్లు రాంబ్రహ్మం, సుడా డైరెక్టర్ దేవభక్తుని కిషోర్, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్, నాయకులు వల్లభనేని రామారావు, దొడ్డ రవి, బత్తుల మురళిప్రసాద్, కుర్ర భాస్కరరావు, పిన్ని కోటేశ్వరరావు, పైడిపల్లి సత్య నారాయణ, చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, సరిపూడి సతీష్, వలరాజు, చింత నిప్పుల కృష్ణ చైతన్య, మక్కల కమల, పైడిపల్లి సత్యం, జేశ్వంత్, ప్రదీప్, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు మద్దులపల్లి మోడల్ కాలనీ ప్రభుత్వం మిగులు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి...

## అధికారులకు మద్దులపల్లి సీపీఐ గ్రామ శాఖ డిమాండ్

**ఖమ్మం (రూరల్), మే 28, ప్రభాతవార్త :** మద్దులపల్లి రెవిన్యూ పరిధిలోని 178/1/4, 179/1/2, 175/1/పి గల సర్వే నెంబర్లలో 1997వ సంవత్సరంలో మద్దులపల్లి, తెల్దారుపల్లి గ్రామాలలో గల నిరుపేదలను గుర్తించి ఆనాటి ప్రభుత్వం 370 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారిలో 117మందికి మాత్రమే మద్దులపల్లిలో గల మోడల్‌కాలనీలో ప్రభుత్వ ఇండ్ల స్థలాలను ఇవ్వటం జరిగిందని, మద్దులపల్లి సీపీఐ నాయకులు పున్నం రంగారావు, పెంటాల శ్రీరాములు, షేక్ జానిమియాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా మిగిలి ఉన్న సుమారు కాలనీ ప్లాట్‌లను అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని గత 20సంవత్సరాలుగా అధికారులకు విన్నవించుకుంటున్నా... అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకునే దాఖలాలు లేవని వారు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్లాట్‌ల విలువ రూ. 15,18లక్షల వరకు ఉంటుందని, వాటిని కొంత మంది వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇండ్ల స్థలాల ప్రక్కనే ఉన్న ప్రైవేట్ భూములలో వెంచర్లు వేస్తూ మరి కొంత మంది వ్యక్తులు ఈ స్థలాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సీపీఐ మద్దులపల్లి గ్రామ శాఖ ఆరోపిస్తుంది. గతంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మద్దులపల్లిని దతత్త తీసుకున్న సమయంలో ఈ ప్లాట్‌ల సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. ఇకనైనా సంబందిత ఉన్నతాధికారులు కలగజేసుకుని అర్హులైన నిరుపేదలకు మోడల్ కాలనీలో గల ఖాళీ ఇండ్ల స్థలాలను ఇవ్వకపోతే వారే అర్హులైన లబ్ధిదారులను తీసుకునివెళ్ళి ప్లాట్‌ల ఆక్రమణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

# పొంగులేటి అనుచరుడిపై మంత్రి పువ్వాడ అనుచరుల భౌతిక దాడి

**వివాదానికి కారణమైన సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టింగ్‌లు**

**రెండు రోజులు క్రితం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో జై పొంగులేటి నినాదాలు**

**చీకటి కార్తీక్‌పై మంత్రిపువ్వాడ వర్గీయుల భౌతిక దాడి**






**ఖమ్మం, మే 28, ప్రభాతవార్త:** మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు చీకటి కార్తీక్ పై అధికార పార్టీకి చెందిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు చెందిన కొందరు అనుచరులు భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన సంబంధించిన వివరాలు ..... ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఆదివారం ఎన్టీఆర్ సర్కిల్లో జరుగుతుండగా, ఈ వేడుకలలో పాల్గొనేందుకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులు భారీ కాన్వాయ్‌తో అక్కడికి రావాల్సి ఉంది. ఈ వేడుకలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ బహిష్కృత నేత మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు చీకటి కార్తీక్ ముందుగానే అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వర్గీయులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఎన్టీఆర్ విగ్రహం వద్దకు భారీగా చేరుకున్నారు. జై పువ్వాడ, ఎ న్టీఆర్ అమర్ రహే.. అనే నినాదాలు ఒక వైపు, మంత్రి వర్గీయులు చేస్తుండగా, అక్కడే ఉన్న చీకటి కార్తీక్ జై పొంగులేటి అనే నినాదాలు చేయడంతో అక్కడ ఒకరిపై ఒకరు వాదనకు దిగారు. దీంతో అదికార పార్టీకి చెందిన పువ్వాడ అజయ్‌కుమార్ అనుచరులు ఒక్కసారిగా చీకటి కార్తీక్‌పై దాడికి దిగారు. కింద పడేసి పిడి గుద్దులు గుద్దారు. అక్కడే ఉన్న పోలీస్‌లు కార్తీక్‌ను ఆటో సహాయంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ వివాదానికి గత రెండు రోజుల క్రితం ఫేస్ బుక్‌లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనతి కుటుంబ సభ్యులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలుస్తుంది. భూ వివాదాలు, వ్యక్తి గత ఆరోపణలు చేయడం వల్ల చీకటి కార్తీక్‌పై దాడికి దిగినట్లు తెలుస్తుంది. ఫేస్ బుక్‌లో అతను చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతలు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చే యగా, కార్తీక్‌పై పలు సెక్షన్‌ల కింద బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. దీనిని అధునుగా చూసుకొని ఎన్టీఆర్ శత జయంతి వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన కార్తీక్‌పై పథకం ప్రకారం దాడి చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనతో ఇరు వర్గీయులలో టెన్షన్ వాతావరణం నెలకొంది. తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ విషయం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసే అవకాశాలున్నాయని భావించిన పోలీసులు పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఖమ్మంలో ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.




# టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్‌టీఆర్‌శతజయంతి ఉత్సవాలు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 15వ డివిజన్ కొత్తగూడెంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఎన్టీ రామారావు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం నాయకులు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జంగాల నాగేశ్వరరావు, ఎస్‌కే.ఖాదర్‌బండ్ల వెంక టేశ్వర్లు, కర్రీ చిన్న ఏసు, గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్‌మాల్స్‌ను ప్రారంభించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వైరా రోడ్డు నందు కొప్పు నరేష్‌కుమార్, కొప్పు ఉమా మహేశ్వరరావు, పసుమర్తి మోహన్, బ్రదర్స్‌లతో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ ట్రెండ్స్, అవంత్ర ట్రేండ్స్ షాపింగ్ మాల్స్‌ను ఖమ్మంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజరాంబ్రహ్మం ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి మాల్స్‌ను దర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద అవంత్ర ట్రెండ్స్ మాల్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మహా నగరాలకు దీటుగా అన్ని రకాల మోడల్స్‌ను ఈ మాల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ పాకాల పాటి విజయనిర్మల శేషగిరి, రిలయన్స్ ట్రెండ్స్ వీఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భావన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ జయప్రదంకై కరపత్రం ఆవిష్కరణ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**




భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) అనుసంధ తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా 3వ మహాసభలను జయప్రదం కోరుతూ ఆదివారం ఖమ్మం పట్టణంలోని ఖానాపురం బల్లేపల్లి ఏరియాలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ పాల్గొని, మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక పరిస్థితులలో భవన నిర్మాణ కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా మహాసభను జూన్ 1న ఖమ్మం పట్టణంలో జరుగుతుందని, ఈ యొక్క మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ పటేల్, బోడ నాగేశ్వరరావు, మోహన్‌రావు, గంగుల శ్రీను, సైదులు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి పోడురైతు భరోసా యాత్రను

# ఓర్వలేక బీఆర్ఎస్ నాయకుల విమర్శలు

అశ్వాపురం,మే28,ప్రభాతవార్త.

ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శనివారం 8000మంది గిరిజనులతో ఇల్లందు క్రాస్‌రోడ్డు నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి చేపట్టిన భారీ ర్యాలీని చూసి ఓర్వలేకనే మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోడురైతు భరోసాయాత్ర కాదు పాదుయాత్ర అని విమర్శించడాన్ని ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు పొడియం అనిల్‌కుమార్ విద్దూరంగా వుందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదిన్నర సంవత్సరాలకాలంలో ఏ ఒక్కరైతుకైనా పోడుపట్టా ఇచ్చారా అని ప్రశ్నించారు. పోడుసాగు విషయంలో అటవీ అధికారులు వస్తే తరిమికొట్టండని చెప్పింది గౌరవ పినపాక శాసనసభ్యులు కాదా, ఆయన మాటలు నమ్మిన గిరిజనులు చేసిన దాడిలో ఫారెస్ట్ ఆఫీసర్ ప్రాణం పోయింది వాస్తవం కాదా, అంత్యక్రియలకు హాజరై నీతులు పలికింది వాస్తవం కాదా, గిరిజనులు జైలు జీవితం అనుభవిస్తుంది వాస్తవం కాదా, మీ రాజకీయ స్వలాభంకోసం అడవిబిడ్డలను, అటవీ అధికారులను ఇంకెంతకాలం ఇబ్బందులకు గురిచేస్తారని ప్రశ్నించారు. పాదుయాత్ర అని వ్యాఖ్యానించిన నాయకుడే మండలంలో పోడుభూములకు పట్టాలు ఇప్పిస్తామని, గిరిజనులు, గిరిజనేతరులవద్ద డబ్బులు వసూలుచేయలేదా అని ప్రశ్నించారు. త్వరలో ఉమ్మడిఖమ్మం జిల్లాలో రాజకీయ ప్రకంపనలు సృష్టించబోతున్న శీనన్న నాయకత్వంలో మీరు తిన్నవి మొత్తం కక్కిస్తామని, వడ్డీతో సహా చెల్లించేందుకు సిద్ధంగా వుండాలని, గిరిజన ప్రాంతంలో ఆక్రమణకు గురైన ప్రతిసెంటు భూమి బాధితులకు అప్పజెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని, నిన్నటివరకు పొంగులేటితో రాజకీయంగా, ఆర్థికంగా లబ్ది పొందిన నాయకులు గతాన్ని గుర్తు తెచ్చుకోవాలని, భవిష్యత్తులో గిరిజనులపై, గిరిజనులకు వెన్నంటివున్న నాయకులపై తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.




## ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు



అశ్వాపురం,మే28,ప్రభాతవార్త.

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను ఆదివారం అశ్వాపురంలో టీఎన్‌టీయూసీ నాయకులు బానోత్ సదర్‌లాల్ ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టీఆర్ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సదర్‌లాల్ మాట్లాడుతూ 1982లో ప్రాంతీయపార్టీ పెట్టిన ఎన్‌టీఆర్‌కు కార్మిక నాయకుడిగా మద్దతునిస్తూ తనచేతిని కట్‌చేసి ఎన్‌టీఆర్‌కు రక్తతిలకం దిద్ది, ఆయన వీరాభిమానిగా పేరుగాంచి, టీఎన్‌టీయూసీ యూనియన్‌లో ఎన్నో పదవులు అనుభవించానని, అందుకు ఎన్‌టీఆర్‌కు ఎంతో రుణపడి వున్నాని తెలిపారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార ్యక్రమంలో డాక్టర్ సాయినాద్, గుర్రం నాగేశ్వరరావు, పరుచూరి రాకేష్, తలపనేని కొండలరావు, అశ్వాపురం ఆటో యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.

# పేదల పెన్నిది ఎన్టీఆర్:ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 28:

ఎన్‌టీఆర్ పేదల పెన్నిది అని, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలో ఖమ్మం మహాజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారని, పేదలకు ఇండ్లు ఇచ్చారని ఎంతో యువతకు ఆదర్శంగా





నిలిచిన నేత ఎన్‌టీఆర్ వారి సేవలు చిరస్మరణీయం అన్నారు. తొలుత ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బ్లడ్‌బ్యాంక్, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, సీఐ రమేష్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, జిల్లా టీడీపీ నాయకులు వట్టం నారాయణదొర, మండల కమ్మ మహాజన సంఘం గౌరవ అధ్యక్షులు దండారాథ కృష్ణ, సలహాదారులు నామా వెంకటేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు చెన్న కేశవులు, పూర్ణ, తిరుపతి, లోకేశ్వరరావు, భాస్కర్‌రావు, వెంకటేశ్వరరావు హరి, పుచ్చకాయల శంకర్, యాదగిరి. శ్రీను, సతీష్, రాము, దొడ్డపనేని రాంగోపాల్‌లు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల కల నెరవేర్చిన సీఎం కేసీఆర్



మణుగూరు, ప్రభాతవార్త, మే 28:

వీఆర్‌ఏల కల సీఎం కేసీఆర్ నెరవేర్చారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో వీఆర్‌ఏల ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకంలో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో వీఆర్‌ఏలను క్రమబద్దీకరించాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వీఆర్‌ఏలు ఆనందంతో కలిసి వచ్చి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం అభినందనీయం అన్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగాను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పనులు పరిశీలించిన రేగా



మణుగూరు, ప్రభాతవార్త, మే 28:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామంలో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రదేశాన్ని సందర్శించి పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం స్థలాన్ని కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధి చేస్తుందన్నారు. బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణం కోసం స్థలం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## సింగరేణి క్యాంటీన్ వ్యవస్థ అధ్వానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 28:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్యాంటీన్ వ్యవస్థ దారితప్పుతుందని, పీకేఓసీ-2 క్యాంటీన్ అధ్వానంగా తయారైందని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ బి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీకేఓసీ-2 క్యాంటీన్ నందు భోజనం ఏర్పాట్లు ఘోరంగా ఉన్నాయని, సబ్సీడీపై నడుస్తున్న క్యాంటీనా లేక వ్యాపార ధోరణితో నడుస్తున్న క్యాంటీనా అని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం క్యాంటీన్ నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తయారయ్యే పదార్ధాలలో క్వాలిటీ, క్వాంటిటీ మరిచిపోయారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి ఆహార పదార్ధాలను రుచికరంగా తయారు చేసి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో టీవీఎంపీ ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రాంమూర్తి, ఈశ్వర్‌రావు, విల్సన్‌రాజు, బిక్షపతి, బుచ్చిరెడ్డి, ముజాఫర్, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి మాయ మాటలు ప్రజలు నమ్మరు: అన్వర్

### ఎమ్మెల్యే రేగా కృషితోనే పినపాక అభివృద్ధి చెందుతోంది



కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య అద్యక్షతన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖమ్మం జిల్లా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోడు యాత్ర పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కొంత మంది వారి స్వార్ధ ప్రయేజనాల కోసం గిరిజనులను అడ్డు పెట్టుకొని మీటింగ్‌లు యాత్రలు అంటూ రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. అధికారం అనుభవించినప్పుడు ఏ ఒక్క గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయలేని వారికి ఇప్పుడు గిరిజనులు గుర్తుకు రావటం విడ్డూరంగా ఉందన్నారు. వారి రాజకీయ భవిష్యత్తుకోసం కపట ప్రేమను వలక పోస్తున్నారన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముదుండాలని సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ సర్కార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందన్నారు. ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ప్రత్యేక శ్రద్ద తీసుకొని గిరిజనులు సాగు చేకుంటున్న భూములను ప్రభూత్వం ద్వారా సర్వే చేయించి వారికి పట్టాలు ఇచ్చేందుకు తెలంగాణ సర్కార్ తేదీలు కూడా ప్రకటించిన విషయం తెలిందే అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం, రేగా సత్యనారాయణ. బైరిశెట్టి చిరంజీవి, గుమ్మడవల్లి ప్రసాద్, కటుకోజ్వల వేణు, మలకం వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధిని చూడలేకనే పొంగులేటి విమర్శలు




మణుగూరు, ప్రభాతవార్త, మే 28:

పోడు యాత్ర పేరుతో పొంగులేటి కుటిల రాజకీయాలు చేస్తున్నారని, కళ్లు ఉండి రాష్ట్రంలో అభివృద్దిని చూడలేక పొంగులేటి విమర్శలు చేస్తున్నారని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొంత మంది స్వార్ధ రాజకీయాల కోసం, స్వార్ధ ప్రయోజనాల కోసం గిరిజనులను అడ్డుపెట్టికుని మీటింగ్‌లు, యాత్రలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దూసుకెళ్తుందుని అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పోడు సర్వే పూర్తి చేసి పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కత్తి రాము, వెంకట్‌రెడ్డి, కుర్రి నాగేశ్వరరావు, రాంరెడ్డి, నవీన్, బాబురావు, రమాదేవి, చంద్రకళ, మట్టపల్లి సాగర్‌యాదవ్, ముద్దంగుల కృష్ణ, హబీబ్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, మే 28 (ప్రభాతవార్త):
దాతలు అందజేసిన విరాళాలతో పట్టణంలోని గుర్రాలచెరువు రోడ్‌లో గల హిందు స్మశాన వాటికకు శివుని విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు గాను గత ఆరు నెలలుగా విరాళాలను సేకరించి ఏపిలోని తిరువూరు గ్రామం నుండి విగ్రహాన్ని తెప్పించారు. కాగా ఆదివారం ఆదివారం స్మశాన వాటికలో స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ వేలూరు సుబ్రహ్మణ్యం, వేద పండితుల మంత్రోపదారణ మధ్య ప్రత్యేక పూజలు అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కాగా స్మశాన వాటికలో కాటి కాపరి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, అంకత మల్లికార్జునరావు, మందపాటి మోహన్‌రెడ్డి, సంక ప్రసాద్, మానేపల్లి ఏసు, లక్ష్మణరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులమడలో వైద్య శిబిరం




అశ్వారావుపేట రూరల్, మే 28 (ప్రభాతవార్త):
వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల పరిధిలోని మారుమూల గ్రామమైన మొద్దులమడలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి రాందాస్ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పలువురి వద్ద రక్తపరీక్షలు సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పారిశుద్ధ్యంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని అన్నారు. సబ్బంది క్షేత్రస్థాయిలో ప్రతీనిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటున్నారని ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వారికి సమాచారం అందించాలన్నారు. దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, విజయ్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సులో పొగలు

అశ్వారావుపేట రూరల్, మే 28 (ప్రభాతవార్త):



బస్టాండ్ ప్రాంగణంలో ఆగిన ఆర్‌టిసి బస్‌లో ఒక్కసారిగా పొగలు రావడంతో ప్రయాణీలకు భయాందోళనకు గురయ్యారు. భద్రాచలం ఆర్‌టిసి డిపోకు చెందిన బస్సు రాజమండ్రి వెళ్ళి తిరిగి వస్తుండగా స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో స్టాపింగ్ పాయింట్‌లో ఆగింది. ఈక్రమంలో బస్సు ఇంజన్ నుండి హఠాత్తుగా పొగలు రావడంతో బస్సు ఎక్కుతున్న ప్రయాణీకులు ఆందోళన చెందారు. దీంతో అప్రమత్తమైన బస్ డ్రైవర్ స్థానిక హమాలీల సహకారంతో పొగను అదుపు చేశారు. దీంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా యన్.టి.ఆర్ శతజయంతి వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, మే 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలాజీ నగర్ లో అభిమానులు యన్.టి.ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బొద్దిపువ్వు అంజి, మల్లెల స్వామి, నాగుల్ మీరా, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి భారత రత్నా ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఆకోఆర్డినేటర్ ముద్రగడ్డ వంశీ డిమాండ్ చేశారు. ఆదివారం బుగ్గవాగు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ముద్రగడ్డ వంశీ, పాలమూల బాలకృష్ణ, టిఎన్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ,సీనియర్ నాయకులు శ్యాం తివారీ, నర్సన్న, వెంకటేశ్వర్లు , సల్మాన్‌రాజ్, శిల్పరవి, నవీన్, ముక్కు శ్రీవెద్, ప్రశాంత్, రాజు, గోరెండ్ల రమ్మయ్యసింగు, రమేష్, దేవరకొండ నవీన్, రాకేష్, ముద్రగడ్డ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ముద్దు బిడ్డ ఎన్టీఆర్



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :
తెలుగు జాతి ముద్దు బిడ్డ, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నటరత్న నందమూరి తారకరామారావు తెలుగుజాతి ముద్దు బిడ్డ అని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయం నుంచి బుగ్గవాగు బ్రిడ్జీ వద్ద గల విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో వారి వెంట సర్పంచులు పాయం స్వాతి, లలిత, చుక్కమ్మ, పద్మ, కవిత, ఎంపీటీసిలు మండల రాము, పూనెం సురేందర్, కృష్ణప్రసాద్, యశోద, బియ్యని రజిని, ఉపసర్పంచ్ రాంబాబు, వల్లపు ఎల్లయ్య, నాయకులు సాంబమూర్తి బోళ్ల సూర్యం శ్రీనివాసరావు, ధనుంజయ్, బిక్షం, కృష్ణ, సత్యనారాయణ, అంజనేయులు, భద్రు, భార్గవ్,రాజు, బండి ఆనంద్, యువతి,యువకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పలు శుభకార్యాల్లో పాల్గొని వధువరులను గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకడోతు పార్వతి హతిరాంనాయక్ ఆశీర్వాదించారు. కార్యక్రమంలో కిషోర్‌సింగ్, బాబులాల్, పార్వతి, భాస్కర్, మహేష్, వెంకట్, రవి, కుసుమ పవార్, శ్రీహరి, నిఖిల్ పవార్, సరస్వతి, సావిత్రి, కళ్యాణి, యువతి, యువకులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో, బోమ్మనపల్లిలో నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి తులసి ఆకులతో చేసిన గజమాలను వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జి. మోహన్‌రావు, రవికుమార్,నల్లమాసు రాజన్న, వెలదండి సత్యనారాయణ, గజ్జల రామశేఖర్, హాజీ, మాజీ ఎంపీటిసి మూడ్ వెంకటేశ్వర్లు, బాలు, సారయ్య, మూడ్ కృష్ణ, కుమార్, బానోత్ రవిందర్, శంకర్, తౌడోజు శ్రీనివాసచారి, రాజేష్, రవి, ఉన్నం వెంకన్న, కృష్ణార్జునరావు, కోర్లకుంట దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై బీఆర్‌ఎస్ శ్రేణుల ఫిర్యాదు



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:
ఖమ్మంలో జరిగిన నిరుద్యోగ మార్చ్ పేరిట నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత పదజాలంలో దుర్భాషలాడి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కించపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌పై బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బహిరంగ క్షమాపణ చేప్పాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు యలమదినద రవి,ఉద్యమనాయకులు మేకల శ్యాం, ఆదూరి రవి, సోషల్‌మీడియా ఇంచార్జీలు ఎంటెక్ మహేందర్, పాలడుగు శేఖర్,సత్తాల హరికృష్ణ, సదరం మహేష్,నీలం రాజశేఖర్, ఈర్ల శ్రీకాంత్‌యాదవ్, మహిళ విభాగం గంద్ర చంద్రవతి, బొప్పి భాగ్యలక్ష్మి తదితరులు డిమాండ్ చేశారు.

## ఘనంగా సురవరం జయంతి వేడుకలు

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్‌లు పూల మాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. సురవరం ప్రతాపరెడ్డి భాష,సాహిత్యము, సాంస్కృతిక పునరుజ్జీవనం, ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లందు పట్టణ అధికార ప్రతినిధి కుంటు నాబ్, మండల ఉపాధ్యాక్షుడు గేరంగుల పోశం, మండల కోఆప్స్ సభ్యులు ఘాజీ, ఆత్మ కమిటీ చైర్మన్ బావుసింగ్, పట్టణ నాయకులు రాచపల్లి శ్రీను, ఎంటెక్ మహేందర్, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో గాలి వాన బీభత్సం- పలు ప్రాంతాల్లో కూలిన చెట్లు

-విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు-కూలిన ఇళ్లు, ఎగిరి పడ్డ రేకుల షెడ్‌లు-విద్యుత్ అంతరాయం

## చల్లబడిన వాతావరణం

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజానీకాన్ని వణికించింది. దాదాపు గంటపాటు మెరుపులతో, భారీ గాలితో వర్షం పడింది. గాలి ప్రభావానికి అశ్వారావుపేట పట్టణంలో పలుచోట్ల చెట్లు నేలవాలగా రేకుల షెడ్లు ఎగిరి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. అంతే కాకుండా మండలంలోని నారంవారిగూడెం, ఊట్లపల్లి, అచ్యుతాపురం, వినాయకపురం, నారాయణపురం, ఆసుపాక, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, మల్లాయిగూడెం ప్రాంతాల్లో పెనుగాలులు ప్రజలను అతలాకుతలం చేశాయి. పలు చోట్ల రహదారులకు అడ్డంగా భారీ వృక్షాలు విరిగి పడ్డాయి. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. గృహాలపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల మట్టిగోడలు వర్షం ప్రభావానికి కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు కూడా గాలిప్రభావానికి తట్టుకోలేక విరిగి పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. ఉధృతంగా వీచిన గాలులుకు రేకుల షెడ్లు ఎగిరి పడటంతో ఒకచోట ఇంటి సీలింగ్ దెబ్బతింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్నవారు అప్రమత్తంగా ఉండటంతో ప్రమాదం తప్పింది. పొగాకు బేరన్‌లు రేకులు లేచి దెబ్బతిన్నాయి. అంతే కాకుండా సాగులో ఉన్న అరటి పంటలు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల పామాయిల్ మొక్కలు కూడా పడిపోయాయంటే గాలిదుమారం ప్రభావం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. మధ్యాహ్నం వరకూ తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజానీకం వర్షంతో చల్లబడిన వాతావరణంతో కాస్త ఉపశమనం చెందారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌ను పునరుద్దరించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం వీచిన గాలిదుమారం పలువురికి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందనే చెప్పాలి.


















## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



*దమ్మపేట విజెన్నీ, మే 28, ప్రభాతవార్త:*

1987-88 విద్యా సంవత్సరంలో దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులను నేర్పించిన గురువులను ఘనంగా పూలతో ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గురువులకు పూలతో పాదాభివందనం చేసి గురువులపై తమకు ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆరోజులలో గురువులంటే భయభక్తులతో మెలిగామని, గురువులు నేర్పిన విద్యాబుద్దులు, క్రమ శిక్షణ వల్ల మంచి పద్దతులు అలవరుచుకున్నామని, గురువులు చెప్పినట్లు ఉన్నదానిలో 10 మందికి సహాయం చేస్తూ మా పిల్లలకు కూడా మంచి విద్యా బుద్దులను నేర్పించి మంచి స్థాయిలో ఉన్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ క్రమ శిక్షణతో విద్యా బుద్దులు నేర్చుకొని మీరంతా మంచి స్థాయిలో స్థిరపడటమే గురువులకు మీరిచ్చే బహుమతి అన్నారు. 35 సంవత్సరాలు తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి మీ అందరినీ కలుసుకునే అదృష్టాన్ని కల్పించారని , మీ అందరినీ చేసి గర్వ పడుతున్నామని అన్నారు. అనంతరం గురువులకు పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాడు చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుక

*దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి భద్రం, నాయుడు సుబ్బారావు, భోగం సత్యం, పానుగంటి భార్గవ్, పానుగంటి మణికంఠ, అల్లాడి అప్పారావు, కణితి లక్ష్మణరావు, గడ్డిపాటి బాబు, ఊకే కుమారి తదితరులు పాల్గొన్నారు.





**ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పించిన పొంగులేటి**

మండల పరిధిలోని నాయుడు పేటలో మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ జయంతి పురస్కరించుకొని పొంగులేటి తన అనుచరులతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్‌టిఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, గోపిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మెచ్చా, తుమ్మల



*దమ్మపేట విజెన్నీ, మే 28, ప్రభాతవార్త:*

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వద్దులగూడెం, నాయుడు పేట రింగ్ సెంటర్‌లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విగ్రహ ఆవిష్కరణలో పార్టీలకు అతీయుతంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు కట్రం స్వామిదొర పాల్గొన్నారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టారని అన్నారు. ఎన్టీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ఈ రోజుకు అమలవుతున్నాయని, ఈ రోజు ఆయన విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజకీయ భిక్ష పెట్టిందని, అశ్వారావుపేట నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరానని ఆయన సాధన కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధార మల్లికార్జునరావు, ఎన్టీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

*అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో పార్టీలకు అతీతంగా తెలుగు వారి ఆరాధ్యదైవం, నట విశ్వ స్వరూపం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, కమ్మ సంఘ అధ్యక్షులు సంకురాత్రి సతీష్, తలసీల ప్రసాద్, కాకర్ల వెంకటేశ్వరరావు, నార్లపాటి శ్రీనివాసరావు, రాములు, సుమతి, ఆరేపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే మెచ్చాకు పాత్రికేయుల వినతి

*దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:*



పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ దమ్మపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సికె నాగార్జున ఆధ్వర్యంలో మండలంలోని తాటిసుబ్బన్న గూడెం ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్ళిన పాత్రికేయులు మండలంలో పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.

## పేటలో తిర్నాటి సంతాప సభ

*అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త:*

ఇటీవల ఆకస్మికంగా మరణించిన ఏఐటియుసి డివిజన్ నాయకులు తిర్నాటి సత్యనారాయణ సంతాప సభను ఆదివారం నిర్వహించారు. సయ్యద్ సలీమ్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సిపిఐ కార్యదర్శి షాబీర్ పాషా ఆయన ఆకస్మిక మరణాన్ని తాను తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యానని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ

## -ఆర్థికంగా చేయూత

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 28*

సింగరేణి మండలంలో ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఎండవేడిమిని సైతం లెక్కచేయకుండా బాదిత కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థికంగా సాయం అందించారు. కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అనంతారపు వెంకటాచారిని పరామర్శించారు కారేపల్లిలో విశ్రాంతి హెచ్ఎం వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంకు గురికావడంతో ఆయన్ను పరామర్శించారు, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా బిఆర్ఎస్ సీనియర్ నేత కొనకండ్ల సత్యనారాయణను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేకల వెంకటయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించి కుమారుడు యాదగిరి. కుటుంబసభ్యులను పరామర్శించారు అదేవిధంగా బాగ్యనగర్ తండా పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ అనారోగ్యంతో మృతి చెందగా భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లావుడ్యా మంగీలాల ఇంటికి వెళ్లి మనోధైర్యం కల్పించారు అప్పాయిగూడెం





పంచాయతీ తులస్యా తండాకు చెందిన వాంకుడోతు సునీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబసబ్యులను పరామర్శించారు సూర్యతండాకు చెందిన అజ్మీర భద్రం అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్నారు ఆయన్ను పరామర్శించారు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు పాటు వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమాల్లో ఎంపిపి మాలోతు శకుంతల, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత బన్సీలాల్, మాజీ ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, ఎంపిటిసిల సంఘం మండల అద్యక్షులు దారావత్ పాండ్యానాయక్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిలు మూడు జ్యోతిమోహన్, బాగం రూపానాగేశ్వరరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, రాంబాబు, పర్సా పట్టాబిరామారావు, బానోతు రాందాస్, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు బానోతు పద్మావతి, ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, భూక్యా రాంకిషోర్, మండల బిసి సెల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల అధ్యక్షులు షేక్ గౌస్‌పాషా, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, సర్పంచ్‌లు మాలోతు కిషోర బానోతు కుమార్, ఇస్లావత్ సుజాత బన్సీలాల్, అజ్మీర అరుణ, బానోతు సక్రు, మారు, బానోతు సంద్యారాందాస్, జర్పుల శాంతి అచ్చు, బానోతు కోటి, హారు, సుడిగాలి బిక్షమయ్య, జాల సాంబ, ఆంగోతు మత్రు, బానోతు వీరన్న, ఆదెర్ల రామారావు, చెవుల చందు, జర్పుల ప్రసాద్, జూపెల్లి రాము, కారాౄలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ కోర్సు సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం

*వైరా, మే28,ప్రభాతవార్త:*

వైరా మండలం రెబ్బవరం హైస్కూల్ నందు పూర్వ విద్యార్థి మొట్టమొదటి 1961 బ్యాచ్ విద్యార్థి, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ అయిన కొల్లి రామారావు గతంలో మూడు లక్షలు వెచ్చించి 10 కంప్యూటర్లతో ఒక కంప్యూటర్ ల్యాబ్‌ను స్కూల్‌నందు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత వేసవి సెలవుల్లో రెబ్బవరం హైస్కూల్ నందు సుమారు 40 మంది విద్యార్థులకు కంప్యూటర్ కోర్సు నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కోర్సును ఏప్రిల్ 25వ తారీఖున మొదలుపెట్టి మే28 వరకు శిక్షణ ఇచ్చారు. దీనికి కొల్లి రామారావు రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేయగా, వైరా నుంచి ఒక ప్రత్యేక ఇన్‌స్ట్రక్టర్ నజియాను నియమించి ప్రతిరోజు కంప్యూటర్



క్లాసులు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్, పవర్‌పాయింట్, నోట్‌పాడ్ మొదలగు కోర్సుల నందు శిక్షణ ఇచ్చారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు కంప్యూటర్ పట్ల అవగాహన పెంచుకొని వారికున్న అనుమానాలను, సందేహాలను నివృత్తి చేసుకొని వాళ్ళు కంప్యూటర్ కోర్సులను నేర్చుకోగలమనే కాన్ఫిడెన్స్ పెంచుకోవడం, కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటే బహు విధాలైన ఉపయోగాలున్నాయని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లి రామారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లి రామారావు, హెడ్మాస్టర్ శివన్నారాయణ, సర్పంచ్ సాదం రామారావు, ఎస్ఎంసి చైర్మన్ వేలునవల పాపారావు, ఉపాధ్యాయులు అచ్చేందర్‌రెడ్డి, గ్రామస్థులు బండి శ్రీనివాసరావు, బి.రామకృష్ణ, మోదేపల్లి అనంతరామయ్య, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్



*వైరా, మే28,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీపరిధిలోని బిసి కాలనీలో వల్లెపు నర్సింహారావు, లక్ష్మీ దంపతుల కూతురు ప్రసన్న ఓణీల కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారి ప్రసన్నను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, వల్లెపు రాము, తిరుపతి శ్రీను, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, కారుకొండ బోస్, అనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

*కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, సీఈవో గాదె నాగయ్యలు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా కామేపల్లి రైతు వేదికలో విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాలకవర్గ సభ్యులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లింగారావు ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మదన్‌లాల్



*వైరా, మే28,ప్రభాతవార్త:*

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో బత్తుల లింగారావు ఇంట్లో తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్,యండ్రాతి గోపాలరావు, కారుకొండ బోస్, అనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.




## చిరువ్యాపారులకు అండగా ప్రభుత్వం



*కారేపల్లి, ప్రభాతవార్త, మే 28*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిరువ్యాపారులకు అండగా నిలుస్తూ కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములు నాయక అన్నారు. ఆదివారం కారేపల్లి మండలంలో పర్యటించిన ఎంఎల్ఏ స్థానిక సినిమా హాల్ సెంటర్ వద్ద బషీర్ టీ స్టాల్‌ను సందర్శించారు. అక్కడ తేనేరు స్వీకరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరువ్యాపారుల సంక్షేమం కోసం ఆర్థికంగా సహకారం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందన్నారు. వీధి వ్యాపారులకు ప్రభుత్వం వసతి కల్పించటంతో పాటు ఒకే ప్రాంతంలో తమ వస్తువులను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస నేతలు తోటకూరి పిచ్చయ్య, మండల ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర , తొడితలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, చెవుల చందు, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వర్గాలకు బాసటగా



## నిలుస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 28*

ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా బాసటగా నిలుస్తుందని వైరా శాసనసబ్యులు లావుడ్యారాములునాయక్ అన్నారు. కారేపల్లిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు ఆదివారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎంఎల ఏ మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను సమకూరుస్తుందన్నారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి మరిన్ని నిధులు కేటాయిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పల్లె దవాఖానాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం వైద్యసేవలు అందిస్తూనే మరోవైపు అన్నివర్గాల సంక్షేమం కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యఖర్చులను భరిస్తుందన్నారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. రైతుల ప్రయోజనం కోసం రైతుబంధు, రైతుబీమా సబ్సిడిలపై విత్తనాలు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , అజ్మీర వీరన్న, భూక్యా రంగారావు, దారావత్ పాండ్యానాయక్, బానోతు పద్మావతి, పప్పుల నిర్మల, మాలోతు

# సత్తుపల్లిలో అంబరాన్నంటిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

### జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి తుమ్మల

సత్తుపల్లి, మే 28, (ప్రభాతవార్త):
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ, విశ్వ విఖ్యాత నటరత్న స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఎన్టీఆర్ రఅభిమాన సంఘాల ఆధ్వర్యంలో బీఆర్ఎస్, తెలుగుదేశం, స్వచ్ఛంద సంస్థలు పార్టీలకు అతీయుతంగా ఉత్సవాలలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి గజ మాలలు వేసి ఘనంగా నివాళులు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఆదివారం ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన శత జయంతి ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. సత్తుపల్లిలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నిర్వహకులు మున్సిపల్ కూసంపూడి మహేష్, వీరవనేని రాధిక బాబి, వల్లభనేని పవన్, మట్టా ప్రసాద్‌ల ఆధ్వర్యంలో

పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా, ముందుగా పట్టణంలో పాత సెంటర్ నుంచి ఎన్టీఆర్





అభిమానులు పెద్ద ఎత్తున పట్టణంలోని మోటార్ సైకిళ్ల ర్యాలీతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ఎన్టీఆర్ అమర్ హై, జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలతో పట్టణంలో మారు మ్రోగించారు. అనంతరం ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ వద్ద ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేక్ కట్ చేసి అనంతరం స్వర్గీయ విగ్రహం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే సండ్ర, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావులు గజ మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటుడిగా,పరిపాలనాదక్షుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలు మూలల నిలబెట్టిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే సండ్ర, మాజీ మంత్రి తుమ్మల అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం కేసీఆర్ పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారని, వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మమనిచ్చే ఘన నివాళి అన్ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,

ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు,యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, జెడ్పిటిసి కూసంపడి రామారావు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి,

వీరవనేని రాధిక బాబి, షేక్. చాంద్ పాషా, అనీల్, మల్లికార్జున్, పాలకుర్తి రాజు, ఎస్ఎస్.పాలెం ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు తుమ్మూరు దామోదర్‌రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల మెచ్చేపాలన అందించిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

### శత జయంతి ఉత్సవాలలో మాజీ ఎంపి పొంగులేటి

సత్తుపల్లి, మే 28, (ప్రభాతవార్త):
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటరత్న,స్వర్గీయ ఎన్టీ రామారావు స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలు నియోజకవర్గంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ఎంపి పొంగులేటి పట్టణంలోని వెంగళరావునగర్ కాలనీనుంచి ఆయన అనుచరులతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలువ వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 9 నెలలు కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీ



రామారావు అందరు ముఖ్యమంత్రి పరిపాలనలను మరిపించే విధంగా ప్రజలు మెచ్చిన అద్భుతమైన పాలన అందించారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఆయన మరణించి 100 సంవత్సరాలు అయినా తెలుగు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అని అన్నారు. ఎన్టీ రామారావు పార్టీని ఏర్పాటు చేసి పరిపాలనలోకి వచ్చింది సందపాన కోసం కాదని, స్వార్ధం కోసం పార్టీని పెట్టలేదని ప్రజలకు సేవ చేయడానికి కొత్త తరాన్ని తయారు చేసి యువతను రాజకీయంలోని తీసుకురావాలనే తపనతో వచ్చారని పొంగులేటి గుర్తు చేశారు. సినిమాల్లో ఏ పాత్ర రవేసినా రాముడు, కృష్ణుడు, దేవత పాత్రలకు సంబంధించి ఏ పాత్ర చేసినా నూటికి నూరు శాతం న్యాయం చేసే వారని, సినీ రంగం, రాజకీయ రంగాలలో పేరు తెచ్చుకున్న గొప్ప మహనీయుడని పొంగులేటి అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడానికి రూ. 2 కి లోబియ్యం, మహిళలకు రిజర్వేషన్ బిల్లు ( పవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అవ్వారావుపేట ఇంచార్జి జాడి ఆదినారాయణ, కొందూరు సుధాకర్, గొరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి రవీందర్‌రడ్డి పద్మ జ్యోతి, తోట గణేష్, మానస నాని, మోరంపూడి రవి, ఉదయ్ భాస్కర్, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత పాస్‌లు పంపిణీ

సత్తుపల్లి, మే 28, (ప్రభాతవార్త):
ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వీరవనేని రాధిక బాబి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా బస్ పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హాజరై వారి చేతుల మీదుగా బస్ పాస్‌లను అందజేశారు. మండలంలో అర్హులైన దివ్యాంగులందరికీ 50 శాతం రాయితీతో బస్ పాస్‌లను ఎన్టీఆర్ శత జయంతి రోజున ఇవ్వాలనే సంకల్పంతో సత్తుపల్లి డిపో పరిధిలో ఆదివారం 200 మంది దివ్యాంగులకు ఉచితంగా బస్ పాస్‌లను అందించారు. యుగ పురుషుడు ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని వార్డు కౌన్సిలర్ వీరవనేని



రాధిక బాబి అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చేతుల మీదుగా దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందించడం కౌన్సిలర్ దంపతులు ఎల్లప్పుడు సహాయ, సహకారాలు అందించడంలో ముందంజలో ఉంటారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు,యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, జెడ్పిటిసి కూసంపడి రామారావు, వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనీల్, చాంద్ పాషా, మట్టా ప్రసాద్, తడికమళ్ల ప్రకాష్ రావు, ఉడతనేని అప్పారావు,మోరంపూడి పాండు, ఖమ్మ సంక్షేమ సంఘం నాయకులు, ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



తల్లాడ, మే 28, (ప్రభాతవార్త)
దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా తల్లాడలో మాజీ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి కేక్ కట్ చేసిన అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేయటంలో ఎన్టీఆర్ చేసిన కృషి ప్రశంసనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా పండ్లు కూడా పంపిణీ చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, దూపాటి భద్రరాజు, గుంటుపల్లి వెంకటయ్య, మూకర ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, దుగ్గిని వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాము, నాసగోని సురేష్, కొమ్మినేని నరసింహారావు, డి. ప్రసాద్, మొక్క కృష్ణార్జునరావు, ఏ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా మారిన తల్లాడ రహదారి

తల్లాడ, మే 28, (ప్రభాతవార్త
పెరుగుతున్న ఎండలకు నిత్యం రద్దీగా ఉండే తల్లాడ పట్టణం ఆదివారం జనాలు లేక వెలవెలపోయింది.



తల్లాడ నుండి దేవరపల్లి వెళ్ళే రహదారి జనం లేక నిర్మానుష్యంగా మారింది. రోహిణి కార్తె ఆరంభం కావడంతో పెరుగుతున్న ఎండలకు జనాలు ఇళ్ళకే పరిమితమ వుతున్నారు. దీనికి తోడు వడగాల్పులు కూడా ప్రారంభం కావడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీటి కొరత కూడా ఏర్పడే అవకాశం లేకపోలేదు.

## లింగాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

కల్లూరు, మే 28, (ప్రభాతవార్త
మండల పరిధిలోని లింగాల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ



నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏడు అడుగుల ఫైబర్ విగ్రహాన్ని ప్రముఖ వైద్యులు రాధా కృష్ణమూర్తి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరపల్లి అరుణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో మాదినేని రాధాకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిత్వ సంపన్నుడు, నట సార్వభౌముడు, పట్టాభిరాముడు, కష్టజీవి, అవినీతి అక్రమాలకు ఆమడ దూరం, సాహసం, స్వాభిమానం, మొండి మూర్తి విభజించిన సంస్కారం విధానాలని ద్వేషించిన వ్యక్తిని ప్రేమించిన మంచి మనిషి డాక్టర్ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ద్విచక్ర వాహనాల ద్వారా జోహార్లర్పిస్తూ, జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

## నిరుపేదలకు మద్దులపల్లి మోడల్ కాలనీ

# ప్రభుత్వ మిగులు భూమిని ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*ఖమ్మం (రూరల్), మే 28, ప్రభాతవార్త :*
మద్దులపల్లి రెవిన్యూ పరిధిలోని 178/1/4, 179/1/2, 175/1/పి గల సర్వే నెంబర్లలో 1997వ సంవత్సరంలో మద్దులపల్లి, తెల్దారుపల్లి గ్రామాలలో గల నిరుపేదలను గుర్తించి ఆనాటి ప్రభుత్వం 370మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారిలో 117మందికి మాత్రమే మద్దులపల్లిలో గల మోడల్కాలనీలో ప్రభుత్వ ఇండ్ల స్థలాలను ఇవ్వటం జరిగిందని, మద్దులపల్లి సీపీఐ నాయకులు పున్నం రంగారావు, పెంటాల శ్రీరాములు, షేక్ జానిమియాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా మిగిలి ఉన్న సుమారు కాలనీ ప్లాట్లను అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని గత 20సంవత్సరాలుగా అధికారులకు విన్నవించుకుంటున్నా... అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకునే దాఖలాలు లేవని వారు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్లాట్ల విలువ రూ. 15,18లక్షల వరకు ఉంటుందని, వాటిని కొంత మంది వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇండ్ల స్థలాల ప్రక్కనే ఉన్న ప్రైవేట్ భూములలో వెంచర్లు వేస్తూ మరి కొంత మంది వ్యక్తులు ఈ స్థలాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సీపీఐ మద్దులపల్లి గ్రామ శాఖ ఆరోపిస్తుంది. గతంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మద్దులపల్లిని దతత్త తీసుకున్న సమయంలో ఈ ప్లాట్ల సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. ఇకనైనా సంబందిత ఉన్నతాధికారులు కలగజేసుకుని అర్హులైన నిరుపేదలకు మోడల్ కాలనీలో గల ఖాళీ ఇండ్ల స్థలాలను ఇవ్వకపోతే వారే అర్హులైన లబ్దిదారులను తీసుకునివెళ్ళి ప్లాట్ల ఆక్రమణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.
..

## మంచినీటి రోలింగ్ డబ్బాలు పంపిణీ



*పినపాక ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన ఎర్రగుంట, టేకులగూడెం గ్రామ ప్రజలు నిత్యం మంచినీరు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో గ్రామప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించేంకు డిఆర్డిఏ ఐటీడీఏ మంజూరు చేసిన వాటర్ రోలింగ్ క్యాన్లను 50 కుటంబాలకు ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆదివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుండి వలస ఆదివాసీలు మంచినీరు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో గ్రామస్తుల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ రామారావు, సామాజిక కార్యకర్త తోలం శ్రీను, సిద్ధల హుస్సేన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలి



*పినపాక ప్రభాతవార్త:*
ఉపాధి హామీ పని కోసం మండల పరిధిలోని ప్రతి ఒక్కరు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆదివారం తెలియజేశారు. మండల పరిధిలోని టేకులగూడెం వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించిన ఆయన ఉపాధి హామీ పథకం యొక్క పనుల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజుల పనులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేసవిలో కూలీలు పనులు చేస్తున్న చోట తాగునీరు, మెడికల్ కిట్లు, డేరాలను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతపంటి సత్యం, సర్పంచ్ కల్తీ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుషోత్తంరెడ్డికి నివాళులు అర్పించిన నాయకులు

*మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త*
కేసముద్రం మాజి జెడ్పిటిసి, మాజి ఎమ్మెల్యే వేం నరేందర్రెడ్డి సొదరుడు వేం పురుషోత్తంరెడ్డి గత రెండు రోజుల క్రితం ప్రయాణిస్తున్న కారు గంగదేవిపల్లి సమీపంలో ఆర్టిసి బస్సును ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న పురుషోత్తంరెడ్డి తీవ్ర గాయాల పాలై అక్కడిక్కడే మరణించాడు. ఆదివారం జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, డాక్టర్ మురళీనాయక్తో కలసి వరంగల్ హంటర్రోడ్డులోని తన స్వగృహంలో పురుషోత్తంరెడ్డి బౌతికకాయానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



*ముదిగొండ, మే 28, ప్రభాతవార్త :*
నూతనంగా నిర్మించినటువంటి గుడిలో బంగారు మైసమ్మ పోతురాజు సమేత విగ్రహ ప్రతిష్టను ఆదివారం బాణాపురం గ్రామ ఎస్సీ కాలనీ కుల పెద్దలు సమక్షంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని బెందు అర్జున్ జ్ఞాపకార్థం వారి కుమారుడు బెందు మంగయ్య, కళ్యాణి దంపతులు ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆర్ధిక సహాయం చేసిన దాతలకు, సహకరించిన గ్రామ పెద్దలకు, కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సాతానిగూడెంలో ఎన్టీఆర్ శతయంతి ఉత్సవాలు



*కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను తెలుగు తమ్ముళ్లు,అభిమానులు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీకి,ప్రజలకు,రాష్ట్ర,దేశానికి నందమూరి చేసిన సేవలను కొనియాడారు. వి నందమూరి తారక రామారావు సేవలు మరువలేనివని,తెలుగువాడినని చెప్పుకునే ధైర్యంను ఇచ్చింది ఎన్టీఆర్ అని బిఆర్ఎస్ మండల నాయకులు యల్లమద్ది నరసింహారావు ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో యల్లమద్ది నరసింహారావుతోపాటు సూర శ్రీనివాస్, కన్నేటి బుచ్చయ్య,జొన్నలగడ్డ జోగాచారి,నాగండ్ల జగ్గయ్య పాల్గొన్నారు.

## మరుగునపడ్డ కొమురంభీం విగ్రహం

*మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త*
గిరిజన, ఆదివాసి విప్లవ యెధుడు కొమురంభీం విగ్రహాన్ని రోడ్డు వెడల్పులో భాగంగా మూలన పడేశారని వెంటనే అట్టి విగ్రహాన్ని నెలకొల్పాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్నాయక్ అధికారులను కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ. గిరిజనుల హక్కుల కోసం పోరాడి రక్తతర్పణం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాడు తుడుందెబ్బ నాయకులు ముత్తుదొరతో కలసి కష్టించి విగ్రహాన్ని నెలకొల్పామని, ఇప్పుడు అభివృద్ధి పేరుతో రోడ్డువెడల్పులో భాగంగా వివేకానంద సెంటర్లో ఉన్న విగ్రహాన్ని తొలగించి ఏటిగడ్డతండా సమీపంలో వేశారని గత ఐదు సంవత్సరాల నుండి విగ్రహం అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని ఎక్కడ నుండి అయితే విగ్రహాన్ని తీశారో అక్కడే మరల విగ్రహాన్ని నెలకొల్పాలనాన్నరు.




## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ ఎన్టి రామారావు శతజయంతిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపలి్ల నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టిఆర్ అభిమానులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక పిఎస్సార్



సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ జండాను మండల టిడిపి ఉపాధ్యక్షుడు గోగినేని వెంకట సీతారామారావు ఎగురవేసారు. స్వర్గీయ ఎన్టిఆర్ చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బర్త్డేకేక్ను కట్చేసి అందరికి పంచారు. అలాగే, దాదాపు వెయ్యి మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎన్టిఆర్ అభిమానులు తలశిల రాధాకృష్ణ, తలశిల సృజన్, అక్కినేని నాగేశ్వరరావు, సూరపనేని రామకృష్ణ, పావులూరి వెంకటేశ్వరరావు, నలమాసు మల్లయ్య, మామిడి గోవిందు, కోలేటి మస్తాన్రావు, ఈసం శ్రీనివాసరావు, కొర్లకుంట కిరణ్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ రాయపూడి నవీన్, కడియాల నగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణమూర్తిని సన్మానించిన రాయల



*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*
మంగాపురంతండా గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి చేస్తున్న సామాజిక సేవలకు, రైతు శ్రేయోభిలాషి గుర్తింపుతో ఇంటర్నేషనల్ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటి డాక్టరేట్తో సత్కరించింది. ఈ సమాచారం తెలుసుకున్న టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆదివారం ధీరావత్ రాధాకృష్ణమూర్తిని కల్సి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు భూక్య చిన్ననాయక్, సూరేపల్లి రవి, గెల్లా శ్రీనివాసరావు, భూక్య సీత్యా, సైదులు, హేమ్లు, యాతాకుల శ్రీనాధ్, ధనమూర్తి, గుగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించాలి

**భద్రాచలం, ప్రభాతవార్త ::**
భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం వార్త పత్రికలో "ఈ పాపం ఎవరిది ..?" అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పందించారు. ఆదివారం ఉదయం వెంటనే బ్రిడ్జిపాయింట్ వద్దకు చేరుకుని వరుస ప్రమాదాలకు కారణమైన స్పీడ్ బ్రేకర్‌లను

**-వార్త కథనాలకు స్పందించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**
**-ప్రమాదాల నివారణపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు పలు సూచనలు చేసిన ఏఎస్పీ**







తక్షణమే తొలగించమని ఆదేశించారు. శనివారం తెల్లవారు జామున ఆక్సిడెంట్ అయిన బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి ఆక్సిడెంట్‌కు గల కారణమైన స్పీడ్ బ్రేకర్‌లో ఉన్న లోపాలను గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కల్పిస్తున్న వాటిని తొలగించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఎస్సైకు తగు సూచనలు చేశారు. రేడియం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయమని, ఫారెస్టు చెక్‌పోస్టు నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు ఇంకా ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయమని ఆదేశించారు.


ఈ పాపం..
ఎవరిది?



అనంతరం ఇదే విషయంపై నేషనల్ హైవే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టడానికి మీ వంతు కృషి చేయాలని సంబంధిత అదికారులకు సూచించారు. అనంతరం వాహనదారులను ఉద్దేశించి ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకుండా అతివేగంగా తమ వాహనాలను నడపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మద్యం త్రాగి వాహనాలు నడపరాదని భద్రాచలం, చుట్టుపక్క ప్రజలకు అనేక సూచనలు చేశారు.



## ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:**
వచ్చేనెల 4వ తేదీన జరిగే ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్‌లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మామిడిపల్లి బుచ్చి రాములు ఇంటి వదనద కూలీలైన్ ఏరియా సీపీఐ ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రాజ్యాంగం, లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అడ్డు అదుపు లేకుండా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని అనేక ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈ ప్రజాగర్జన బహిరంగ సభ కొనసాగుతుందని అన్నారు. ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటుగా అన్ని వర్గాల ప్రజానీకం దండుగా కదలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, కందుల జ్ఞానయ్య, కత్తెర రవీందర్, కూకట్ల కిషోర్, మోత్కూరి శంకర్, అనంతగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28ః**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఏరియా అధికారులు, గుర్తింపు సంఘం నాయకులతో



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం భద్రాద్రి స్టేడియం సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సింగరేణి ప్రగతికి సంబంధించిన ఫొటో గాలరీని ఏర్పాటు చేయాలన్నారు. ఆ తర్వాత పీకేఓసీ-4 వ్యూ పాయింట్‌ను, కేపీయూజీ మైన్ సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నాగేశ్వ రరావు, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, మధుసూధన్‌రావు, శోభన్, రామేశ్వర్‌రావు, షబ్బీరుద్దీన్, నబీ, టీబీజీకేఎస్ నాయకులు వీరభద్రయ్య పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల,
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

